ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 21, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## రుణమాఫీ అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



16వ పేజీలో...

- రేషన్‌కు ఈ-కేవైసికి సర్కార్ ఆదేశం
- ఈ-పాస్ యంత్రంతో కుటుంబ సభ్యుల వేలిముద్రల అప్‌డేట్
- అనర్హుల వివరాల తొలగింపునకు చర్యలు
- రేషన్ డీలర్ల ద్వారానే ప్రక్రియ అమలు



# రేషన్‌కు.. ఈ-కేవైసీ ఖచ్చితం

ఇక నుంచి వేలిముద్ర వేయాల్సిందే..



ఖమ్మం, ప్రభాతవార్త


రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పంపిణీలో ఈ-కేవైసీ అమలుకు శ్రీకారం చుట్టింది. కార్డుదారుడితో పాటు కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కెవైసి సమర్పించాలని పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. కుటుంబ సభ్యులందరూ రేషన్ దుకాణాలకు వెళ్లి వేలిముద్ర వేసి ఈ-కెవైసి సమర్పిస్తేనే బియ్యం పంపిణీ చేయనున్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ కోటా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లబ్ధిదారుల వేలి ముద్రలు సేకరించి ఈ-కెవైసి పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసింది.

2వ పేజీలో...

వార్త ఎఫెక్ట్

# పత్రికా ప్రకటనలో.. వాస్తవాలెన్ని

- చిరు ఉద్యోగిపై బ్రహ్మాస్త్రమా..?
- తప్పును ఒప్పుకుంటునే సమర్థించుకోవడమా..?
- రామా ఏమిటీ రాక్షసత్వం కథనానికి స్పందించిన దేవస్థానం ఈవో



2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో గల గోశాలలోని ఒక ఆవును కనికరం లేకుండా ఆటోకు కట్టేసి గోశాల (గోకులరామమ్)కు ఈడ్చుకెళ్ళిన సంఘటనపై వార్త పత్రికలో మంగళవారం ప్రచురితమైన "రామా ఏమిటి రాక్షసత్వం" అనే కథనానికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్పందించారు. ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రకటనలో ఈ విధంగా స్పందించారు.. ఈ నెల 17వ తేదీన ఆలయం వద్ద ఉన్న గోశాల నుండి రెండు గోవులను గోశాల నందు పనిచేస్తున్న వర్కర్ ట్రాలీ మీద ఎక్కించుకుని పురుషోత్తపట్నం గోశాల (గోకులరామమ్) వద్దకు తీసుకుని వెళ్లుటకు ప్రయత్నించిన సందర్భంలో రెండు గోవులు ఆటోలో ఎక్కుటకు గాను సహకరించక సుమారు ఒక గంట పాటు ప్రతిఘటించిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేని పరిస్థితులలో సంబంధిత వర్కర్ అయిన బీ.దుర్గాప్రసాద్ (ఔట్ సోర్సింగ్) లేగను ఆటో ట్రాలీ మీద, సదరు ఆవును ఆటో వెనుక భాగమున తాడుతో కట్టి తీసుకొని వెళ్ళినట్లుగా సదరు వర్కర్ తెలియజేశాడని

## జి.ఓ.59 దరఖాస్తుల వసూళ్లుకు చర్యలు చేపట్టాలి

జి.ఓ.59 కింద వచ్చిన దరఖాస్తులకు డిమాండ్ మేరకు అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో వసూళ్లు జరిగేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



16వ పేజీలో...

పదిహేను రోజుల్లో జీవో 59 ప్రక్రియను

# పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల




16వ పేజీలో...

## క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత

- మణుగూరులో మండల స్థాయి పాఠశాల క్రీడా ఉత్సవాలు ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

8వ పేజీలో...



# రేషన్‌కు ఈ-కేవైసి ఖచ్చితం

- రేషన్‌కు ఈ-కెవైసికి సర్కార్ ఆదేశం
- ఈ-పాస్ యంత్రంతో కుటుంబ సభ్యుల వేలిముద్రల అప్‌డేట్
- అనర్హుల వివరాల తొలగింపునకు చర్యలు
- రేషన్ డీలర్ల ద్వారానే ప్రక్రియ అమలు



డీలర్లు తమ పరిధిలోని కార్డుదారులకు సమాచారం అందించి ఒకేసారి కుటుంబసభ్యులంతా వచ్చి వేలిముద్రలు వేసుకొని ఈ-కెవైసి పునరుద్ధరించుకునేలా చూడాలని పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు వారం రోజులుగా రేషన్ దుకాణాలలో ఈ-కెవైసి ప్రక్రియ నడుస్తోంది.

**ఈ కెవైసీ నమోదు ఇలా..**

రేషన్‌కార్డు కలిగిన కుటుంబ యజమానితో పాటు కార్డులో ఉన్న కుటుంబ సభ్యులంతా సమీప చౌకధరల దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రంలో వేలి ముద్రలు వేయాలి. వేలిముద్ర వేయగానే రేషన్‌కార్డు నెంబర్‌తోపాటు సభ్యుల ఆధార్ నెంబర్ చూపిస్తుంది. వీటిని సరిచూసిన తర్వాత ఆకుపచ్చ రంగు వెలిగి సదరు సభ్యుల కెవైసి పునరుద్ధరణ జరుగుతుంది. ఒకవేళ ఈ-పాస్ య ంత్రంలో ఎరుపురంగు వెలిగితే సదరు వినియోగదారుని రేషన్‌కార్డు, ఆధార్ సరిపోల్చలేమంటూ రిజెక్ట్ సూచిస్తుంది. దీంతో ఒక యూనిట్ రేషన్ కార్డు నుంచి తొలగింపునకు గురవుతుంది. రేషన్ కార్డులో ఎంత మంది పేర్లు ఉంటాయో వారంతా చౌకధరల దుకాణానికి ఈ-కెవైసి కోసం ఒకేసారి వెళ్లాల్సి ఉంటుంది. ఒకవేళ ఒకరిద్దరు గైర్హాజరైతే వారు కుటుంబం నుంచి దూరం అయ్యారని గుర్తిస్తూ అందుబాటులో ఉన్న వ్యక్తుల ఈ-కెవైసిని పరిశీలిస్తారు. ఈ ప్రక్రియలో గైర్హాజరైన యూనిట్ల వివరాలు ఈ-పాస్ యంత్రంలో నమోదై ఉంటాయి. తర్వాత యూనిట్లను తొలగిస్తారు.

**ఆధార్‌కార్డు అప్‌డేట్ అయితేనే...**

లబ్దిదారుని ఆధార్‌కార్డు అప్‌డేట్ పూర్తయితేనే కార్డులో పేరు కొనసాగుతుంది. లేనిపక్షంలో కార్డు నుంచి లబ్దిదారుని పేరు తొలగించనున్నారు. కెవైసి పునరుద్దరణకు పౌరసరఫరాల శాఖ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే రేషన్ డీలర్లకు కెవైసి పునరుద్దరణ గురించి ఈ-పాస్ య ంత్రంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. కెవైసి పునరుద్దరణకు రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంపై వేలిముద్ర సమర్పించాలి. ఈ-పాస్ యంత్రాలలో ఈ -కెవైసి అనే కొత్త అప్లికేషన్‌ను అందుబాటులో ఉంచారు. లబ్దిదారు రేషన్ దుకాణానికి కార్డు నెంబర్, ఆధార్ నెంబర్ సమర్పించాలి. ఈ ప్రక్రియలో అర్హులైన వారిపేర్లు కార్డులో ఉంచి కెవైసి సమర్పించని వారి పేర్లు తొలగించనున్నారు. కొంత మంది వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇళ్లకే పరిమితమై న నేపథ్యంలో అలాంటి వారి కోసం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కెవైసి ప్రక్రియ పూర్తయితే కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్తవారి పేర్ల నమోదుకు అవకాశం లభిస్తుంది.

**డీలర్లకు తలనొప్పే...**

రేషన్ కార్డుకు ఈ-కెవైసి అనుసంధానం రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారనుంది. రేషన్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరి వేలిముద్ర సేకరించాలంటే ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఒక్కో దుకాణం పరిధిలో 400 నుంచి 600 వరకు రేషన్ కార్డులున్నాయి. అయితే ఒక్కో కార్డులో ఒకరి నుంచి ఎనిమిది వరకు కూడా కుటుంబ సభ్యులున్నారు. వీరందరి వేలిముద్రలు సేకరించాలంటే డీలర్లపై అదనపు భారం పడనుంది. డీలర్లకు అదనపు భారమే..

## పత్రిక ప్రకటనలో వాస్తవాలెన్ని ..

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నారు. సదరు ట్రాలీను అత్యంత నెమ్మదిగా గోవుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకుని వెళ్లినట్లుగాను ఒకటి / రెండు సందర్భాలలో రోడ్డు మీద ఉన్న గోతులు కారణంగా ఆకస్మికంగా అత్యవసర బ్రేక్ వేసిన సందర్భంలో మాత్రమే గోవు ముందుకు వచ్చి వెనుకకు వెళ్ళుట జరిగిందని తెలియజేశారు. ఈ విషయం సదరు వర్కర్ ముందస్తుగా సంబంధిత గుమస్తాకు గాని, పర్యవేక్షకులకు గాని, అధికారులకు గాని తెలియజేయుట జరుగలేదని, సదరు విషయమును సంబంధిత గుమస్తా అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి చేసిన ఫిర్యాదు మేరకు సదరు వర్కర్‌ను విధుల నుండి పూర్తిగా తొలగించడం జరిగిందని, తదుపరి గోవును వెంటనే తెలంగాణ ప్రభుత్వ వెటర్నరీ వైద్యుడితో పరీక్షించగా ఎటువంటి అనారోగ్య పరిస్థితులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నట్లుగా ధృవీకరించి సర్టిఫికెట్ జారీ చేశారని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని సమర్థించుకుంటూనే కార్యనిర్వహణాధికారి అసలు విషయాలను పక్కదోవ పట్టించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిరు ఉద్యోగి అయిన దుర్గాప్రసాద్‌ను జరిగిన సంఘటనకు బాధ్యుడిని చేస్తూ విధుల నుండి తొలగించి అసలు బాధ్యుడిని వెనుకేసుకొస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వైరల్ అయిన వీడియోలలో గోశాల ఇంచార్జ్ స్పష్టంగా ఆటో వెంట పయనించినట్లు కనిపిస్తున్నా అతనికి తెలియదని సమర్థించడం వెనుక ఆంతర్యం ఏమిటని జంతు ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు.

అంతేకాకుండా ఆటో అత్యంత నెమ్మదిగా పయనిస్తుందని కార్యనిర్వహణాధికారి సమర్థించడం వీడియోలో ఉన్న వాస్తవానికి వ్యతిరేకంగా ఉందని, అంతేకాకుండా గత కొంతకాలంగా వెటర్నరీ వైద్యశాలలో వెటర్నరీ డాక్టర్ లేకపోయినా .. డాక్టర్ సమక్షంలో ఆవును పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్లు సర్టిఫికేట్ ఏ విధంగా తీసుకున్నారని జంతు సంరక్షణ సమితి సభ్యులు ప్రశ్నిస్తున్నారు.

## రుణమాఫీ లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి




ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్షరూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ జీవో 58, 59, గృహలక్ష్మీ, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ జీపీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందన్నారు. అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారిగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతోపాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం జీవో నెం.58, 59ద్వారా అవకాశం కల్పించి 58లబ్దిదారులకు పట్టాలు అందించడం జరిగిందని 59కింద దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జీవో నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్దీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాసం స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం కింద అందిస్తున్న ఆర్థికసహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారుల స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తిచేసే మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతోపాటు సంపద, వనాల కింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టిసారించడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శివలింగయ్యతోపాటు అదనపు కలెక్టర్ సుహాసిని, డీఈవో వినోద్‌కుమార్, పీఆర్ ఈఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఈఈ దామోదర్, ఉద్యానవనశాఖ అధికారిణి కెఆర్.లత, ఎల్‌డీఎం శ్రీధర్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు నేస్తం ట్రస్ట్ రూ.30వేల ఆర్థిక సహాయం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండలంలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆ గ్రామంలోని ఒక కుటుంబానికి చెందిన అక్క తమ్ముడు ఏడాకుల ఝాన్సీ, ప్రేమ్ సాయిరెడ్డికి పై చదువుల నిమిత్తం మంగళవారం సాయంత్రం వారికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండా రెడ్డి మాట్లాడుతూ.. వారి పిల్లల చదువులు మధ్యలో ఆగకుండా వారి కుటుంబానికి నేస్తం ట్రస్ట్ తరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, ట్రెజరర్ ఇండ్ల వెంకట రాజేష్, ట్రస్ట్ సభ్యులు సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండా రెడ్డి, ఆవుల శివ నాగిరెడ్డి, పేరం రామిరెడ్డి, డి.బాల నారాయణరెడ్డి, బత్తుల మల్లీశ్వరి, ఇండ్ల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ప్రధాన రహదారి

**ఇనుగుర్తి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన చెరువుకట్ట నెల్లికుదురు,కేసముద్రం వెళ్ళు ప్రధాన రహదారిపై ఇటీవల జులైలో కురిసిన వర్షాలకు కట్టకు రంధ్రం(బుంగ)పడి కట్ట కిందికి కుంగి పోతుందనే ఉద్దేశ్యంతో అప్పటి తహశీల్దార్ అబిదలీ తాత్కాలిక మరమత్తుకై మట్టినిపోయించారు. కట్టపై పోసిన మట్టి ప్రస్తుతం కురుస్తున్న అడపాదడప వర్షాలకు కరిగి ప్రమాదకరంగా మారుతున్నప్పటికి సదరు అర్‌అండ్‌బి అధికారులు ఇప్పటివరకు కన్నెత్తి చూడకపోవడం దారుణమని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇదే ప్రదేశంలో మండల కేంద్రానికి చెందిన నాగెల్లి ప్రభాకర్ బైక్‌పై వెళ్తుండగా మట్టికుప్ప వద్ద ప్రమాధం జరుగడంతో ఒకరికి చేయి విరిగిన సంఘటన నెలకొంది.ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాధాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైల్వే మూడవ లైను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

రైల్వే మూడవలైను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే మూడవలైను కొరకు జిల్లాలోని కురవి, గార్ల, కేసముద్రం మండలాలోని గ్రామాల్లో 59.14ఎకరాల భూసేకరణ చేపట్టడం జరిగిందన్నారు. సర్వే చేసిన భూముల రైతులతో మాట్లాడి ఒప్పించాలన్నారు. భూసేకరణ కొరకు రైతులకు అందజేసిన నష్టపరిహారం వారి ఖాతాలలో జమ అయిందా లేదా పరిశీలించాలన్నారు. సాలార్‌తండా నుండి ఆర్టీగార్డెన్ వరకు ఉన్న 6కిలోమీటర్ల రహదారిని సిబ్బందిని రెండు బృందాలుగా చేసి 15రోజుల్లో పూర్తి చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. జాతీయ రహదారి 365బొడ్డుగొండ, వేపచెట్టు తండాల వద్ద రహదారి పనులను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జాతీయ రహదారుల ఈఈ విద్యాసాగర్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, సర్వే అధికారి నర్సింహామూర్తి, ఆయా మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు సంజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**హన్మకొండ,ప్రభాతవార్త**



నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కాజీపేటలో గల ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్ నిల్వలు, బిల్లు పుస్తకాలు, స్టాక్ ఇన్వాయిస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. విత్తనాలు, పురుగు మందులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఆర్‌పి ధరలకే కంటే ఎక్కువ విక్రయిస్తే లైసెన్స్ రద్దుచేస్తామన్నారు. రైతులకు విక్రయించిన ఉత్పత్తులకు సంబంధించి నగదు బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణాల్లో లైసెన్స్ కనిపించేలా ప్రదర్శించాలన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సిలో సాధారణ ప్రసవం



**కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ జి.శిరీష తెలిపారు.ముచ్చర్లకు చెందిన గర్భిణీ మహిళ ధారావత్ అనూష కాన్పు నిమిత్తం వైద్యశాలకు రాగా సాధారణ ప్రసవం చేయడం జరిగిందన్నారు.తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యవంతంగా ఉన్నారని తెలిపారు.తల్లికికెసిఆర్ కిట్‌ను అందించి బిడ్డకు అవసరమైన టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎంపీ సెంటర్‌లో గణేష్ నవరాత్రి



ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.మహంకాళి రామ నరసయ్య



ఆధ్వర్యంలో ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణంలో జరుగుతున్నాయి.నవరాత్రుల్లో భాగంగా ఒక్కో రోజు ఒక్కో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామనరసయ్య, కమిటి సభ్యులు, భక్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహంకాళి రామనరసింహం, వినయ్,గాదె కృష్ణ,నాగుబండి హనుమంతరావు,కేసగాని నాగయ్య,పెరుగు సైదులు,నగేష్,తంగిళ్లపల్లి తిరపతయ్య,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి ఫైర్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణ శివారులోని కాకర్లపల్లి రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరపనేని బాబి కుమారుడు చైతన్యచే నూతనతనంగా ఏర్పాటు చేసిన క్రాంతి ఫైర్ వర్క్‌షాప్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంటక వీరయ్య బుధవారం ప్రారంభించారు. రానున్న దీపావళి పండుగను పు రస్కరించుకొని ఈ క్రాంతి ఫైర్ వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన బాణా సంచా వస్తువులకు (టపాసులు) ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రజలకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించి వ్యాపారాన్ని మర్తింప జేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర ఆకాక్షించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ అద్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, కార్యదర్శి అంకం రాజు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్ చాంద్‌పాషా, అద్దంకి అనీల్, కావేరి నర్సింహారావు, యూత్ అధ్యక్షుడు వల్లభనేని వపణ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.5.25 కోట్లు మంజూరు : సండ్ర

**సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గంలో పలు మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు గాను రూ. 5 కోట్ల 25 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన నిధులు ఈ దిగువ తెలిపిన మండలాల్లోని ఆయా గ్రామాల అభివృద్ధికి గాను వెచ్చించనున్నారు. సత్తుపల్లి మండలం బుగ్గపాడు, యాతాలకుంట, కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామాల అభివృద్ధి పనులకు ఇట్టి నిధులు మంజూరైయ్యాయి. బుగ్గపాడు నుండి యాతాల కుంట గ్రామం వరకు బీటి రోడ్డు, యాతాల కుంట బ్రిడ్జికి రూ. 3 కోట్ల 75 లక్షలు, కల్లూరు మండలం చిన్నకోరు కొండి గ్రామంలో అంతర్గత రోడ్లకు రూ.1 కోటి 50 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధన్యవాదాలు తెలిపారు.

## ట్రైకోడెర్మా తో అధిక ఉత్పత్తి



**కురవి, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

ట్రైకోడెర్మాను పొలంలో చల్లడం వలన అధిక ఉత్పత్తి సాదించవచ్చని మల్యాల కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతీ, కిశోర్‌లు అన్నారు. బుధవారం వరంగల్‌కు చెందిన బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థినులు రూరల్ అవేర్‌నెస్‌లో భాగంగా మండలకేంద్రంలో నాలుగు నెలల కాలవ్యవధిలో రావేవ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రైకోడెర్మాతో భారీ ఉత్పత్తులు చేసుకునే విధానాన్ని వ్యవసాయ విద్యార్థినులు కీర్తన, రంజని, రికిత, ప్రవలిక, హరిప్రియ రైతుల ఆధ్వర్యంలో ప్రదర్శించారు. 100కేజిల ఎఫ్‌వైఎంలో ఒక కేజి ట్రైకోడెర్మా కలిపి సుమారు ఒకవారం పాటు ఉంచి దాన్ని పొలంలో చల్లడం వలన అనేక రకాల పంట తెగులను నివారించవచ్చని విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు.

## నేరాలు-దారుణాలు

## రేషన్ షాప్ మాజీ డీలర్ కరణ్‌సింగ్ మృతి

**కారేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**



కారేపల్లి మండల పరిధిలోని వెంకటయ్యతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత కారేపల్లి మండల రేషన్ షాప్ డీలర్ల సంఘం మాజీ అధ్యక్షులు గుగులోత్ కరణ్‌సింగ్(63) బుధవరాం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాదపడుతున్న కరణ్‌సింగ్ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతుడు కరణసింగ్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పలువురు కరణ్‌సింగ్ మృతదేహాన్ని మాజీ ఎంపీపీ భానుదేవలానాయక్, గ్రామ సర్పంచ్ బానోతు బూలి, మాజీ సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులతో పాటు పలువురు నివాళులర్పించారు.

## పండితాపురంలో దాడి : ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



పండితాపురం గ్రామంలో జరిగిన దాడిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.బొమ్మగాని పిచ్చయ్య వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన నల్గురు వ్యక్తులుపాత,వ్యక్తిగత ఘర్షణలను దృష్టిలో పెట్టుకుని అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం అతనిని ఖమ్మం వైద్యశాలకు తరలించారు. పిచ్చయ్య తండ్రి వెంకన్న స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేయగా దాడికి పాల్పడిన నల్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



**పిచ్చయ్యను పరామర్శించిన కనకయ్య**

తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పిచ్చయ్యను భద్రాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య బుధవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు.దాడి సంఘటనకు సంబంధించిన వివరాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మడుగు సాంబమూర్తి, రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్





**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ అభయహస్తం ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలో వేరు వేరుగా ప్రచారం చేశారు. దుకాణ సముదాయాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో అమలు చేయనున్న కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీ కార్డును అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీనెల రూ.2500లు, రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఆర్‌టిసి బస్సులో మహిళలకు ఉచితప్రయాణం, రైతు భరోసా ద్వారా ప్రతీ ఏటా రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు బోనస్ రూ.500 అదే విధంగా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత పథకాల గురించి వివరించారు.

## రేపు మహబూబాబాద్ జోనల్‌స్థాయి క్రీడలు రెడ్యాలలో

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జోనల్‌స్థాయి క్రీడలను ఈ నెల 22న రెడ్యాలలో నిర్వహి స్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రటరీ మోహన్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల్లో గార్ల, బయ్యా రం, మహబూబాబాద్ మండలాలకు చెందిన గతంలో ఎంపికైన అండర్-14, అండర్-17 బాలబాలికలు కబడ్డి, ఖోఖోతో పాటు వాలీబాల్ క్రీడల్లో ఎంపిక చేసిన క్రీడాకారులతో నిర్వహించడం జరుగుతుందని పెర్కొన్నారు. మూడు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు అదే రోజు ఉదయం 9గంటలకు సకాలంలో క్రీడాకారులను తీసుకొని రావాలని సూచించారు.




## నాటుసారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం దుమ్ముగూడెం మండలానికి నాటుసారాను తరలించి విక్రయాలు జరుగుతున్న నలుగురు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు తన సిబ్బందితో కలిసి సీతానగరం గోవిందాపురం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గోవిందాపురం గ్రామశివారులో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా పోలీసులను చూసి వారు పారిపోతుండగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రెండు మోటారు సైకిళ్ళు, రెండు బస్తాల నాటుసారాను నలుగురు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కిష్టారం ఏరియాకు చెందిన కణితి అజయ్, మడకం ధర్మ, మడకం సర్వేష్, కంగాల రమేష్‌లుగా గుర్తించారు. ఆ నలుగురు వ్యక్తులు తెలంగాణలో నిషేధించిన నాటుసారాను ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తక్కువ ధరకు కొని తెలంగాణ రాష్ట్రంలో పలు గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నామని తెలిపారని, వారి వద్ద నుండి 40 లీటర్ల నాటుసారా రెండు మోటార్ సైకిళ్ళను పోలీసులు స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. ఆ నలుగురుపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన ఉబ్బ వేణు, తెల్లం నరేష్‌లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. వారు ఇరువురిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు, వారికి ఎటువంటి సంబంధం లేదని సస్పెండ్ ఆదేశాల్లో పేర్కొన్నారు.

## ఏపీజీవీబీ సారపాక బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, అవగాహన సదస్సు

సారపాక ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం సారపాక ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంక్ మేనేజర్ విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు బ్యాంక్ ఆవశ్యకత ప్రజలకు ఎటువంటి భరోసా ఉంటుంది, ఎటువంటి నమ్మకం ఉంటుంది, ప్రైవేటు సెక్టార్‌కు గవర్నమెంట్ సెక్టార్‌కు గల తేడా ఉందని వివరించారు. బోర్డు తిప్పేసే కంపెనీలతో ఏ విధంగా జాగ్రత్త ఉండాలో ఒక ప్రత్యేకమైనటువంటి కార్యక్రమంలో వై.సతీష్‌కుమార్ మేజిక్ షో ద్వారా నిర్వహిస్తూ ఖాతాదారులకు, స్థానికులకు తెలియజేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశ స్త్రీ జాతికి పెద్దన్నగా కేంద్ర మంత్రివర్గంలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. దశాబ్ద కాలాల నుండి ఎందరో మహిళలు ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు నేటికి నెరవేరటం ఆనందంగా ఉన్నదని మహిళలు ప్రధాని మోడీకి భారతదేశంలోని అనేక ప్రాంతాలలో పాలాభిషేకాలు చేశారు. చట్టసభలలో ప్రాతినిత్యం పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మహిళాలోకానికి ఎతో ఉపయోగపడుతుందని, ప్రభుత్వ పథకాలలో అమలులో మహిళలకు అధిక ప్రాముఖ్యత కలిగిందని, భారతదేశంలోని మహిళా రిజర్వేషన్ బిల్లు అన్ని చట్టసభలలో ఉద్యోగ నియామకాల్లో మహిళకు అధిక ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి అన్నారు. స్థానిక బస్టాండర్ సెంటర్‌లోని ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు పట్నాల రవికుమారి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా పూజలందుకుంటున్న గణనాథుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం వివిధ మండపాల్లో కొలువైన గణనాధుడు భక్తుల విశేష పూజలను అందుకుంటున్నాడు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు దుమ్ముగూడెం మండలంలోని వివిధ మండపాల్లో కొలువైన గణనాధుడికి వేదపండితుల మంత్రోత్సరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల్లో కొలువై ఉన్న గణనాథుడికి భక్తులు పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామం వద్ద బ్రిటిష్ కాలం నుండి పూజలు అందుకుంటున్న హెడ్‌లాక్స్ వద్ద ఉన్న గణపతి స్వామి గుడిలో పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాము కాటుతో మహిళ మృతి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడు మండలం సారపాక పరిధిలో అటవీప్రాంతం ఉన్న శ్రీరాంపురం ఎస్టి కాలనీలో పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఈ సంఘనటకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...శ్రీరాంపురం ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న వ్యక్తి రాధా వయస్సు(35) రోజు లాగానే ఉపక్రమిస్తున్న క్రమంలో పాయు కరవడంతో భర్తకు తెలుపుగా బంధువులతో కలిసి ఆమెను ఎస్టీ కాలనీ నుంచి అటవీ ప్రాంతం గుండా తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందిందని తెలిపారు. కాగా మృతురాలికి భర్త వెట్టి సమ్మక్క ఒక పాప ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.

## నిరుపేద గీతకార్మికుడి కుటుంబానికి ఎల్ఓసీ అందచేత

బచ్చన్నపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

మండలంలోని నిరుపేద గీతకార్మిక సామాజికి వర్గకుటుంబానికి చెందిన ఎం.ప్రభాకర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వైద్యానికి పెద్దమొత్తంలో డబ్బులు అవసరం కాగా బాధితునిది పేదకుటుంబం కావడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ స్పందించి రూ.1.50లక్షలు ఎల్ఓసీ మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని ఆస్పత్రిలో బాధితుని కుమారుడు రాకేష్‌కు అందచేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నాగపురి కిరణ్‌కుమార్‌కు, సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. ఉదయ్, రాజు, అజయ్, చిరంజీవి, పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడే అక్రమార్కులు అరెస్టు

మణుగూరు క్రైమ్ ప్రభాతవార్త:



అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న ముఠాను బుధవారం మణుగూరు పోలీసులు పట్టుకున్నారు. మణుగూరు ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం .. బుధవారం పోలీస్ సిబ్బందితో నమ్మదగిన సమాచారం మేరకు పూల మార్కెట్ ఏరియాలో అఫ్జల్ అనే వ్యక్తి ఇంటి దగ్గర మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నామని, వారు సీతారామ చంద్రుల బొమ్మలు కల రాగి నాణేలకు ఏదో రసాయనాలు పూసి నాణెంకు శక్తి కలిగిస్తానని, అప్పుడు ఆ నాణెంకు ఉన్న శక్తితో చాలా డబ్బులు సంపాదించవచ్చునని మాయమాటలు చెప్పి మోసం చేయాలని ఉద్దేశంతో అఫ్జల్ ఐదుగురు వ్యక్తులను హైదరాబాదు నుంచి పిలిపించుకొని అమాయకులను మోసం చేస్తున్నాడనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వారందరినీ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. వారి వద్ద నుంచి రెండు కార్లను, ఐదు రాగి నాణెలను సీజ్ చేశామని వివరించారు.

## జిల్లాలో పెట్రోల్‌పంపుల ఆకస్మిక తనిఖీలు

జనగామ టౌన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యాప్తంగా వివిధ పెట్రోల్ పంపులలో రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ వి.అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచనల మేరకు బుధవారం జాయింట్ టీమ్ కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోల్ పంపులలో తాగునీరు, టాయిలెట్స్, ఫైర్‌సేఫ్టీ, సేల్స్ తదితర అంశాలపై వారు సాయినాథ్ సర్వీసింగ్‌స్టేషన్, శ్రీ ఆనంద సర్వీస్ స్టేషన్, పాలకుర్తి, సేవాలాల్ ఫిల్లింగ్‌స్టేషన్ కామారెడ్డిగూడెం, గోదావరి ఫిల్లింగ్‌స్టేషన్ గొల్లపల్లి, శ్రీలత ఫిల్లింగ్ స్టేషన్ చెన్నూరు, శ్రీరాజమ్మ ఫిల్లింగ్‌స్టేషన్, చాముండేశ్వరి ఫిల్లింగ్‌స్టేషన్, శ్రీసాయి మల్లీ ఫిల్లింగ్‌స్టేషన్ జనగామ, శ్రీసాయి వికాస ఫిల్లింగ్‌స్టేషన్ పెంబర్తిలలో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి కల్తీలేని పెట్రోల్, డీజిల్‌లను మాత్రమే విక్రయించాలని తెలిపారు. పెట్రోల్ పంపులలో ఐదులీటర్ల ప్రామాణిక కొలత పాత్ర ద్వారా పెట్రోల్, డీజిల్ స్వయంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ పంపులు నిర్వహించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా వారుహెచ్చరించారు. ఈ తనిఖీలలో జాయింట్ టీం కమిటీ సభ్యులు డీఎస్‌వో ఎం.రోజారాణి, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాస్, ఐటిసి సేల్స్ అధికారి పృథ్విరాజ్, సంబంధిత డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లగడ్డ గణపతికి ప్రత్యేకపూజలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో బుధవారం బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకుడికి ఇష్టమైన రోజు కావున భక్తులు గణపతికి వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం ప్రత్యేకపూజలు చేసి పండ్లు, పాయసం నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుండ్లగడ్డలోని భక్తులు, చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొని బొజ్జగణపయ్యకు దర్శించుకున్నారు.

## ఏఐటీయుసీ భవన నిర్మాణ, హమాలీ నూతన మండల కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండల ఏఐటీయుసీ భవన నిర్మాణ, హమాలీ సంఘం నూతన మండల కమిటీని సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, హమాలీసంఘం జిల్లా అధ్యక్షులు యాకూబ్, జీడి ఎల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. దేవరుప్పుల మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షులుగా గణిపాక ఆగయ్య, హమాలీ సంఘం అధ్యక్షులుగా కొడిశాల శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సోమయ్య, బెజగం ఎల్లయ్య, పైండ్ల సుధాకర్, ఎర్ల సోమనారాయణ, భిక్షపతి, రాములు, ఎం.నరసింహా, గద్దరవి పాల్గొన్నారు.

# బోనకల్ మండల కాంగ్రెస్‌కు భారీషాక్

*-కలకోటలో కాంగ్రెస్, వివిధ పార్టీల నుంచి 40 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక-కండువా కప్పి ఆహ్వానించిన జడ్పి చైర్మన్ కమలరాజు*

**బోనకల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని కలకోట గ్రామంలో కాంగ్రెస్, వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో 40 కుటుంబాలు చేరాయి. వారికి జడ్పి చైర్మన్, మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజు, వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలు చూసి మధిర నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున గ్రామాల్లో కాంగ్రెస్, వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారని



అన్నారు. దానిలో భాగంగా 40 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరడం సంతోషకరమన్నారు. పార్టీలో చేరిన వారు, కొత్తవారు కలిసికట్టుగా పని చేసి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో మధిరపై గులాబీ జెండా ఎగుర వేసేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, ఇటికాల శ్రీనివాసరావు, జంగా రవికుమార్, వివిధ హోదాల్లో పని చేస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు, వంట బిల్లులు తక్షణమే చెల్లించాలి



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:**

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మద్యాహ్న భోజన పతకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు నెలల తరబడి బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించకుండా చట్టబద్ధ హక్కులు కలినపంచకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం వల్ల మద్యాహ్న భోజన కార్మికులు మరోసారి నిరవదిక సమ్మెకు పూనుకోవాల్సి వచ్చిందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. బకాయి బిల్లులు, వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని, పనిభద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేస్తున్న మిడ్డే మిల్స్ కార్మికుల ప్రదర్శన, ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, విజయలక్ష్మి, దాసుల పుష్ప, మంగ, రాధ, లక్ష్మిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన కోనేరు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:**

మహిళల చిరకాల వాంఛ అయినటువంటి 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదం తెలిపేందుకు నిర్విరామ కృషి చేసినటువంటి ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నాయకుడు కోనేరు సత్యనారాయణ అభినందనలు తెలిపారు. 2014లోనే చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీతో పాటు మంత్రి సత్యవతి రాథోడ్లను కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోనేరు పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో సంక్షేమం

**కురవి, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సారథ్యం లో నియోజకవర్గ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బిఆర్ఎస్ యూత్‌రాష్ట్ర నాయకులు రవినాయక్‌లు అన్నారు. బుధవారం కొత్తూరు జి గ్రామంలో రూ.5లక్షల ఎస్‌డిఎఫ్ నిధుల నుండి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో పయనించేలా చేశారన్నారు.

## గౌరవవేతనం వద్దు.. కనీస వేతనం ముద్దు



**మరిపెడ, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

గౌరవ వేతనం వద్దు.. కనీస వేతనం ముద్దు అని తెలంగాణ అంనగ్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో తమ డిమాండ్‌ల సాధనకై తలపెట్టినసమ్మెలో భాగంగా మున్సిపాలిటి కేంద్రంలో షాపు షాపుకు తిరిగి బిక్షాటన చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం మహాత్మగాంధీ విగ్రహానికి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. గత 40సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఉద్యోగభద్రత లేక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. నేటి కాలంలో ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో ఆర్థికస్థోమత క్షీణించి అప్పుల ఊబిలో కూరుకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుష్ప, జ్యోతి, కలమ్మ, రాములమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డికి ఘననివాళి



**ఎర్రుపాలెం, ప్రభాతవార్త :**

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎర్రుపాలెం మాజీ సర్పంచ్ మరియు ఎర్రుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులైన గుర్రాల రామిరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల ఆత్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల లక్ష్మణరావు, అనుమోలు వెంకట్ కృష్ణారావు, అయిలూరి రంగారెడ్డి, గూడేటి బాబురావు, బొర్రా నారాయణ, కడియం శ్రీనివాసరావు, షేక్ శభానా, దేవరకొండ శ్రీను, దేవరకొండ అనిల్ కుమార్, వై శ్రీను, దేవరకొండ సుధాకర్, పగిడిపల్లి స్వామి, నల్లమోతు ప్రభాకర్, రామిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



**బోనకల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రత్యేకసమావేశాల్లో ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షులు మంద ఆశోక్ మాదిగ అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు అధ్యక్షన జరుగుతున్న రిలే దీక్షలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశోక్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమం న్యాయ మైందని అయినా ఎందుకు చట్టబద్ధత ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాన రాజకీయ పార్టీలు చిత్తశుద్ధి ప్రదర్శించి మాదిగ 59 ఉప కులాలకు సమ న్యాయం చేయాలని ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నర్సింహారావు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి మర్రికంటి గంగాధర్ మాదిగ, ఎఎస్‌సి నాయకులు తాటికొండ వెంకట రత్నం మాదిగ, ఇరుగు పుల్లారావు, కంచర్ల ప్రభాకర్ మాదిగ, తోటపల్లి చిన్నసైదులు మాదిగ, దేవపంగి మధు, జానిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మచీకటిలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్



**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:**

కోట్ల రూపాయల లాభాలతో దూసుకుపోతున్న సింగరేణి సంస్థ పరనయవేక్షణలో ఉన్న ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో కనీస సౌకర్యాలు లేవని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో కలియ తిరిగారు. అక్కడికి వచ్చిన క్రీడాకారులు, వాకర్స్‌తో మాట్లాడారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ప్రకాశం స్టేడియంలో విద్యుత్ దీపాలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, సందేలా సందీప్, ఆనంద్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ప్రజాప్రతినిధులు సహకరించాలి

**మరిపెడ, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని తొర్రూరు ఆర్డీవో నర్సింహరావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు వ్యక్తిగత ద్వేషాలకు వెళ్లకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# డిసిసిబి అధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసిబి అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ బి.బ్లాక్ డిలికేట్ రాయల శాంతయ్య ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన పట్టణ, మండలాధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసి సత్కరించారు. పట్టణ, మండలాధ్యక్షులు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అహర్నిశలు శ్రమించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ప్రతి వార్డులో, మండలంలో, గ్రామంలో పర్యటించి బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరిస్తామన్నారు. విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు కార్డులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని అన్నారు. కొత్తగూడెం పట్టణాధ్యక్షులు బొమ్మిడి మల్లిఖార్జున్, చంచుపల్లి మండలాధ్యక్షులు అంతోటి పాల్, పాల్వంచ పట్టణాధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండలాధ్యక్షులు సకినాల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం బిసి సెల్ పట్టణాధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ మండలాధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పాల్వంచ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు చారి, పాల్వంచ మండల బిసిసెల్ అధ్యక్షులు కట్ట సోమయ్య, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## డిలిమిటేషన్ చేపట్టాలి

**మహిళా బిల్లు ఆమోదానికి ధన్యవాదాలు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త



నియోజకవర్గాల డిలిమిటేషన్ చేపట్టి ప్రతిజిల్లాకు రెండు ఎస్సీ అసెంబ్లీస్థానాలు కేటాయించాలని షెడ్యూల్ కులాల హక్కులపోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా బిల్లుకు ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న ఎస్సీ కులాల తొలగించి రిజర్వేషన్ తిరిగి వెంటనే అమలు చేయాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజన చట్టం తీసుకొస్తే రెండు రాష్ట్రాల్లో ప్రతి జిల్లాకు రెండు ఎస్సీ అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రజిని అంబేద్కర్, గొడ్ల మోహన్‌రావు, ఎనగంటి కృపాకర్, కాకెల్లి సైమన్, ఐ.శంకరన; కండే రాములు, మురిపిడి వెంకటేశ్వర్లు, వై.సత్యనారాయణ, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## వనమా చిన్నవెంకటేశ్వర్లుకు నివాళి

పాల్వంచ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



ప్రముఖ రైతు నాయకులు, పాతపాల్వంచ నివాసి దివంగత వనమా చిన్న వెంకటేశ్వరరావు వర్ధంతిని ఆయన స్వగృహంలో బుధవారం నిర్వహించారు. ఆయన అల్లుడు, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు చిన్నవెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి వనమా రాజేశ్వరి, కుమారులు సంపత్ కుమార్, కుమార్తె విమలాదేవి, కోడళ్లు,మనుమలు, మనుమరాళ్లు పాల్గొన్నారు.

## హమాలీ కూలి రేట్లపై సమావేశం

పాల్వంచ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పాల్వంచ ఛాంబర్స్ నాయకులు, వ్యాపారస్తులు, హమాలీలకు మధ్య బుధవారం కూలి రేట్లపై సమావేశం జరిగింది. హమాలీ తరుపున వారి నాయకులు 25 శాతం పెంచాలని కోరగా అందుకు చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు ఏడున్నర శాతం పెంచుతామని అన్నారు. అందుకు హమాలీ నాయకులు అంగీకరించలేదు. దీంతో సమావేశం వాయిదా పడింది. ఈ చర్చల్లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి గౌరవాధ్యక్షులు మహిపతి రామలింగం, కన్వీనర్ చలవాది ప్రకాశ్, ప్రెసిడెంట్ పెండ్యాల కృష్ణ, రవి కిరాణం ఉల్లిపాయల నాయుడు, సిపిఎం నాయకులు దొడ్డా రవికుమార్, అప్పారావు, సిపిఐ నాయకులు విశ్వనాథం, పూర్ణ, రాహుల్, బిఆర్ఎస్ నాయకలు స్టోర్ చారి, హమాలీ సంఘం నాయకులు చేరాలు, కోటి, గట్టయ్య, రాములు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షునిగా ఆజ్మీరా సురేష్ నాయక్

చుంచుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త



చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీ గ్రామ పంచాయతీ నివాసి ఆజ్మీర సురేష్ నాయక్‌ను ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియామక పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పేద విద్యార్థుల తరుపున వారి సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన సురేష్ నాయక్ కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చారని అన్నారు. అదే భావజాలంతో పాఠశాల దశలోనే ఎన్ఎస్‌యూఐ తరుపున ప్రభుత్వ హాస్టల్లో, కళాశాలలో ఉన్నటు వంటి సమస్యలపై అనేక మార్లు గత గళాన్ని వినిపించాడని అన్నారు. తన కష్టాన్ని గుర్తింపుగా పదవి వచ్చిందని పలువురు అభినందించారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తానని, కాంగ్రెస్ గెలుపు కోసం పని చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, టిపిసిసి సభ్యులు జేవి.శౌరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ర్యాలీ

జూలూరుపాడు, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ బుధవారం ఊలూరుపాడులో భారీ ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా గుడి నుంచి గుండెపుడి క్రాసేరోడ్ బస్టాండ్ సెంటర్ పోలీస్ స్టేషన్ మీదుగా తిరిగి సాయిబాబా గుడి వరకు ర్యాలీ జరిగింది. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెం రామయ్య, సత్యనారాయణ, చంద్ర నరేంద్రకుమార్, మువ్వా రమేష్, పోలుదాసు కృష్ణమూర్తి, ఎల్లంకి కృష్ణయ్య, కొమ్మినేని పాండురంగారావు, లకావత్ గిరిబాబు, రాకటి రంగారావు, చావా వెంకట రామారావు, గుండెపిన్ని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**సిపిఎం నాయకులు కాసాని అయిలయ్య**

సుజాతనగర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



అంగన్‌వాడీలకు తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అంగన్‌వాడీ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల తోటే మన హక్కులను సాధించుకోవాలని తెలిపారు. పోరాటంతోనే రాష్ట్ర సాధ్యమైంది అన్న విషయం గుర్తుంచుకోవాలని, ప్రభుత్వం అంగన్‌వాడీలో లేనిపోని అపోహలను సృష్టించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తోందన్నారు. అంగన్‌వాడీలు సెలవులు లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లు తీర్చడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, కొండె కృష్ణ, బెజవాడ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు కాంగ్రెస్‌తోనే సాధ్యం అయింది

**- ఓటమి భయంతోనే బీజేపీ దొంగ నాటకం**

చుంచుపల్లి, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పాళ్టీ చేసిన కృషి ఫలితమేనని, అందుకు సోనియా గాంధీ చొరవ చూపారని కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విద్యానగర్ పంచాయతీలో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1989లో నాటి యూపీఏ ప్రభుత్వం చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ కోసం బిల్లు ప్రవేశపెట్టిందని, ఆ బిల్లుకు నాటి బీజేపీ నాయకులు మోకాలు అడ్డటం వల్ల ఆగిపోయిందని, మహిళా బిల్లు ప్రవేశపెట్టేందుకు బీజేపీ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో మీనమేషాలు లెక్కించిందని, ప్రస్తుతం రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటమి భయం పట్టుకొని తప్పనిసరిగా మహిళా బిల్లును ప్రవేశపెట్టారని వ్యాఖ్యానించారు. సదరు బిల్లు ద్వారా మహిళా ఓట్లను ఆకర్షించేందుకు హడావుడిగా మహిళా బిల్లును ప్రవేశపెట్టారని ఆరోపించారు. ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, ఆకునూరి కనకరాజు, పూనెం శ్రీను, ఆకునూరి సుప్రియ, తమ్మ రాఘవి, గుడ్ల ఉమా, అందే కనకతారా, సులోచన తదితరులు పాల్గొన్నారు.



# 24న గద్దర్ సంస్మరణ సభ

**గద్దర్ అమరత్వం, జహీర్ లౌకికత్వం చాటిచెప్పుదాం**

**24న స్మారక స్ఫూర్తి సదస్సుకు తరలి రండి**

**సమాయత్త సమావేశంలో నిర్వాహకులు**

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త

గద్దర్ అమరత్వం, జహీర్ అలీఖాన్ లౌకికత్వాన్ని ఈ నెల 24న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనున్న స్మారక స్ఫూర్తి సదస్సు ద్వారా ప్రజలకు చాటిచెప్పుదామని ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న సదస్సు, ప్రచార, సమాయత్త సమావేశం బుధవారం జరిగింది. ప్రజాయుద్ధ నౌకగా, ప్రజా కళాకారుడిగా , ప్రజా గాయకుడిగా పేరు గడించిన గద్దర్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రముఖమైందన్నారు. ఆటా, పాటా తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిందన్నారు.



తెలంగాణ సమాజాన్ని స్వరాష్ట్ర ఉద్యమం వైపు నడిపించిందన్నారు. ఐదు దశాబ్దాల పాటు తన ఆట, పాటతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించారన్నారు. చిరకాల ప్రజాస్వామిక లౌకిక వాది, సియాసత్ పత్రిక ఎండి, ఎడిటర్ జహీర్ అలీఖాన్ కూడా గద్దర్ అంతిమయాత్రలో పాల్గొంటూ ప్రాణాలొదలడం బాధాకరమన్నారు. వారి ఆశయాలను కొనసాగించేందుకు భాగంగానే స్ఫూర్తి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు అతిథులుగా కాంగ్రెస్ శాసన సభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, బిఎస్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం, ఎన్‌డి రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు, ఆత్మీయ అతిథులుగా ప్రొఫెసర్లు కంచె ఐలయ్య, చింతకింది కాశీం, ప్రజాకవి జయరాజు, గాయకులు అందెశ్రీ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, భారత దళిత సేన చైర్మన్ జె.వి.రాజు, సోషల్ డెమొక్రటిక్ ఫోరం నాయకులు ఆకునూరి మురళి, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా.వాసిరెడ్డి రమేష్‌బాబు, తదితరులు హాజరవుతారని తెలిపారు. గద్దర్ అన్న యాదిలో ఆట, పాటలో ఏపూరి సోమన్న కళాబృందం, తెలంగాణ సినీ సంగీత దర్శకుల అధ్యక్షులు బల్లెపల్లి మోహన్, రచయిత గాయకులు ఎస్పాల్, మిట్టపల్లి సురేందర్, రాష్ట్ర, జిల్లా స్థాయి గాయకులు, రచయితలు, కళాకారులతో ఆట, పాట, మాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ జె.బి.శౌరి, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్ర కామేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ బి.కృష్ణయ్య, పర్యావరణ వేత్తలు మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు బందెల నర్సయ్య, కూసపాటి శ్రీనివాస్, మల్లెల రామనాథం, డిహెచ్ఎస్ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కె.రత్నకుమారి, వాసం రామకృష్ణ దొర, రాజేష్ నాయక్, జలాల్, విజయలక్ష్మి, గద్దం రాజశేఖర్, శంకర్, ఉపేందర్, హరికృష్ణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ నవరాత్రి ఉత్సవాలతో మతసామరస్యం: సాబీర్‌పాషా

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:



కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని మతసామరస్యాన్ని చాటుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూ బస్తీ, మేదరబస్తీ, న్యూ గొల్లగూడెం, కూలీలైన్, బూడిదగడ్డ, రామవరం తదితర ప్రాంతాల్లో ఉన్న గణేష్ మంటపాలను ఆయన సందర్శించి పూజలు చేశారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, భాను వెంకట్, రజిని కుమార్, శంకర్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్‌లో భారీగా చేరిన జేవీఆర్‌వోసీ ఉద్యోగులు

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవీఆర్‌వోసీలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్‌లో భారీగా చేరికలు జరిగాయి. బుధవారం జరిగిన సమావేశంలో జేబీకేఎంఎస్, జేబీసీసీఐ, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యుడు పి.మాధవ్‌నాయక్ సమక్షంలో ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ సారథ్యంలో బీఎంఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎం.శ్యాంసుందర్, మల్లారెడ్డి, శ్రీకాంత్, ఎండీ చారి, శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, రమేష్, అయితా రవి, ఈపీ ఆపరేటర్లు, శ్రవణ్ ఎంవీ డ్రైవర్, డి.వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, తదితరులు ఆకర్షితులై స్వచ్ఛందంగా యూనియన్‌లో చేరారు. ముందుగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అన్ని వేళలా బీఎంఎస్ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, నాగప్రసాద్, వినయ్, అల్లి ప్రకాష్, రాజమౌళి, బీమా తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మహిళాసంఘం ఆధ్వర్యంలో శివ సంకల్పం

పాల్వంచ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పాల్వంచ పట్టణంలోని చింతలచెరువు ఆత్మలింగేశ్వర స్వామి శివాలయంలో ఆదర్శ మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో శివసంకల్పం బుధవారం నిర్వహించారు. కోటిపార్థ లింగాలు సేవలో దాదాపు లక్ష శివలింగాలు పూర్తి చేశారు. 18 రోజుల కృషి ఫలితంగా లక్ష శివలింగాలు పూర్తి అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల విమల, రాహారి ప్రసన్న, నిర్మల, ఇందిర, శ్రీదేవి, దుర్గదానం ప్రసన్న, బచ్చు హరీష్, సిహెచ్.శైలజ, శ్రీలక్ష్మి, గౌరి, సత్యవాణి, కొప్పురపు నాగేశ్వరి, ఆలయ ధర్మకర్త మచ్చశ్రీను, వెంకటేశ్వర్లు, కంచర్ల సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యూపీఎస్ క్రీడా పోటీలు ప్రారంభం

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:




కార్పోరేట్ ఏరియా వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ క్రీడలను జీఎం పర్సనల్ బసవయ్య ప్రారంభించారు. 2023-24 సంవత్సర వార్షిక క్రీడలను ప్రకాశం స్టేడియంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సంస్థ క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్‌లతో కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తూ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడల్లో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీజీఎం ధన్పాల్ శ్రీనివాస్, డివైపీఎం కిరణ్ కుమార్, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి తోటల పరిశీలించిన వ్యవసాయశాఖాధికారులు

సుజాతనగర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని నాయకుల గూడెం, వివిధ గ్రామాల్లో వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం మిర్చి తోటలను సందర్శించారు. ఈ సందర్శనలో మిర్చిపంటలో ఎండు తెగులు, రసం పీల్చే పురుగులు, తెల్లదోమ, తామరపురుగులను గుర్తించారు. ఎండు తెగులు, వైరస్ సోకిన మొక్కలను పీకేయాలన్నారు. ఎకరానికి 30 సాలి పసుపురంగు జిగురు అట్టలను పెట్టాలని సూచించారు. అలాగే వేపనూనె 250 మి.లీ ఎకరానికి మొక్కఆకు అడుగు భాగం తడిసేలా పిచికారి చేయాలన్నారు. తప్పని సరి పరిస్థితిలో స్పైనోసాడ్ 75 ఎంఎల్ ఎకరానికి లేదా థయోమిథాక్సాన్ 60 గ్రాములు ఎకరానికి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మి నారాయణమ్మ, కెవికె శాస్త్రవేత్తలు, శ్రీనివాసరావు, శివ, మండల వ్యవసాయాధికారిణి జి.నర్మద, వ్యవసాయ విస్తరణ అధికారి శరత్ చంద్, రైతుల చందు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య**

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:




తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్‌లో బుధవారం నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఎస్పీ రంజిత్‌కుమార్ చౌదరి, పోస్టు మాస్టర్ సంతోష్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. భారతీయ తపాలా శాఖకు సంబంధించిన వివిధ పథకాలు ఎస్‌బీ, ఆర్‌డీ, టీడీ, ఎంఐఎస్, ఎస్‌సీఎస్ఎస్, ఎన్ఎస్‌సీ, ఇండియన్ పోస్టు పేమెంట్ బానయంకు, ఇన్సూరెన్స్ సేవలు, ఆధార్ సేవలు, పార్సిల్ సేవలు తదితర వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగదీష్, పట్టణ ప్రజలు, వినియోగదారులు పాల్గొన్నారు.

## గణపతికి గరిక, మారేడు దళార్చన

పాల్వంచ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



పట్టణంలోని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి మండపంలో బుధవారం మహిళలు గణపతికి గరిక, మారేడు దళాలతో లక్ష సహస్ర నామార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చలవాది ప్రకాష్, బచ్చుశ్రీనివాస్, డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, చలవాది రాజ్యలక్ష్మి, మందడపు ఉమ, హరీష్, నాగ, ఇందిర, సుష్మ, కల్పన, కవిత, భాను, విజయ, జ్యోతి, దీప్తి, తేజ, దుర్గ, శ్యామల, భారతి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని



భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా



నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## అక్రమ అరెస్టును ఖండించండి

**-అఖిలపక్ష నాయకులు**

**-కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ**

చర్ల ప్రభాతవార్త:

చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి పలువురు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలన కక్ష సాధింపు దోరణలో జరుగుతుందని విమర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు యాడారి సత్యనారాయణ, కొత్తపల్లి ఆంజనేయులు, నల్లూరి మురళీ, సత్తిబాబు, జడ్పీటీసీ ఇర్ప శాంత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అవుల విజయ భాస్కర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పరుచూరి ప్రేమ్‌చంద్, కొసరాజు రాజు, పంజా రాజు, కాకి అనిల్, దొడ్డి తాతారావు, దొడ్డి సూరిబాబు, రేగళ్ల సుధాకర్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో మాత్రమే గుర్తొచ్చే ఆదివాసి గిరిజన గ్రామం శ్రీరాంపురం ఎస్టి కాలనీ

**-కె. వి.రమణ**

సారపాక, ప్రభాతవార్త ::

భద్రాచలం ఐటిడిఏకి కూత వేటు దూరంలో ఉన్న సారపాక గ్రామపంచాయితీలోనీ ఆదివాసి గిరిజన గ్రామం శ్రీరాంపురం ఎస్టి కాలనీ నేటికి కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోకపోవడం సిగ్గుచేటని, శ్రీరాంపురం ఎస్టి కాలనీ ఆదివాసి గ్రామంలో దాదాపు 100కుటుంబాలు నివాసం ఉంటున్నా.. ఈ గ్రామానికి నేటికీ విద్యుత్తు, త్రాగునీరు, ప్రాథమిక విద్య, అంగన్వాడీ, రోడ్డు మార్గం వంటి కనీస సౌకర్యాలు లేకుండా అంధకారంలో మగ్గిపోతుందని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కే.వి. రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎస్పీ నాయకులు గోడేటి వెంకటేశ్వర్లు, కొప్పుల రాంబాబు, పొడుతూరి రవీందర్‌లతో పాటు శ్రీరాంపురం ఆదివాసీ గిరిజన గ్రామాన్ని సందర్శించి పాము కాటుకి గురై సకాలంలో వైద్య చికిత్స అందక మరణించిన ఆదివాసీ వివాహిత, ముగ్గురు చిన్న పిల్లల తల్లి వెట్టి రాధ కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి. రమణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎలక్షన్లు వచ్చినప్పుడు మాత్రమే ఈ గ్రామం గుర్తుకొస్తుందని, విద్యుత్ సౌకర్యం లేని కారణంగా మంగళవారం రాత్రి వివాహిత వెట్టి రాధ భర్త సమ్మయ్య తన ఇంట్లో వంట చేస్తుండగా పాము కాటుకి గురైందని, రోడ్డు మార్గం లేకపోవడంతో సరైన సమయంలో వైద్య చికిత్స అందక మరణించిందని, ఈ గ్రామంలో ఎవరికీ అనారోగ్యం సంభవించిన సకాలంలో వైద్య చికిత్స అందక మృత్యువాత పడుతున్నారని, అయినా ప్రభుత్వం స్పందించడం లేదని, స్థానిక గిరిజన ఎమ్మెల్యే,



ప్రజా ప్రతినిధులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఈ గ్రామం గుర్తుకొస్తుందా అని ప్రశ్నించారు. తక్షణం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ గ్రామానికి కనీస మౌలిక వసతులు రోడ్డు, విద్యుత్, మంచినీరు, పూర్వ ప్రాథమిక విద్య, అంగన్వాడీ వంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామంలో గత సంవత్సరం 2022 జులై 8నాడు వెంకటేశ్వర్లు-రత్తమ్మ దంపతుల కుమారుడు తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండగా రోడ్డు సౌకర్యం లేని కారణంగా మోకాళ్ళలోతు బురదలో తల్లి భుజాలపై వైద్యశాలకి తరలిస్తున్న క్రమంలో చనిపోవడం జరిగిందని, ఈ విధంగా ఈగ్రామంలో విషపురుగుల భారిన పడి, అనారోగ్యానికి గురైతే రోడ్డు వసతి లేని కారణంగా సకాలంలో వైద్యం అందక మరణిస్తున్నారని, నేటికి విద్యుత్ సౌకర్యం లేని గ్రామం ఐటీసీ పి యస్ పి డి పరిశ్రమ చెంతనే ఉండడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణం ఈ గ్రామానికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, లేదంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమకార్యచరణ తీసుకుంటామని తెలియజేశారు.

## ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన

**-కాటాయిగూడెం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డా.ఈ.ఉషారాణి, డా.జ్యోతిల ఆద్వర్యంలో దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిభిరాన్ని స్థానిక సర్పంచ్ నూపా సుమిత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్‌లు మాట్లాడుతూ .. ప్రజలు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కలిగి ఉండాలని వివిధ రకాల వ్యాధులకు



ఆయుర్వేద మందులతో ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కీళ్ళవాతం, గ్యాస్ట్రిక్ ట్రబుల్, రక్తహీనత, ఆయాసం, దగ్గు, జలుబు, మోకాళ్ల నొప్పులు, పక్షవాతం, జ్వరం, చర్మవ్యాధులు, స్త్రీ వ్యాధి గ్రస్తులైన సుమారు 85 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది ఈశ్వరి, వీరభద్రారావు, ఆశావర్కర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత

**- మణుగూరులో మండలస్థాయి పాఠశాల క్రీడా ఉత్సవాలు ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 ః

రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని క్రీడలంటే తనకెంతో ఇష్టమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు మండలస్థాయి క్రీడా



ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రతిక్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, ప్రతి గ్రామంలో క్రీడాప్రాంగణాలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. అన్నిరకాల సదుపాయాలను క్రీడాకారులకు కల్పిస్తుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంఈవో వి.వీరాస్వామి, ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ, సర్పంచులు బచ్చల భారతి, కారం ముత్తయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కొత్తగూడెం, సెప్టెంబర్ 20 – ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దిలో నాకెవరు సాటి లేరు... అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 6,12,25,21 వార్డు, రామవరం, ఎస్‌సీబీ నగర్, హనుమానన బస్తీ, గణేష్ బస్తీలో సుమారు రూ.3 కోట్లతో పలు అబివృద్ధి పులకు శంకుస్థాపనలు చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.215 కోట్లతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కాపు సీతాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, బత్తుల వీరయ్య, కూరపాటి విజయలక్ష్మి, మాదా సత్యవతి, బండి నరసింహా, సాహేరా బేగం, కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు.

## గొత్తికోయ గుంపులో కార్డన్ సెర్చ్

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 20 – ప్రభాతవార్త:



మండలంలోని మైలారం గొత్తికోయ గుంపు మధ్య గుంపులో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు. వారి సమస్యలను సీఐ పెద్దన్న కుమార్, ఎస్సై సంతోష్ తెలుసుకున్నారు. కరెంట్ సౌకర్యం కల్పించాల్సిందిగా ప్రజలు సీఐని కోరారు.




# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-ఆరు గ్యారెంటిలతో అధికారం తథ్యం**

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పిసిసి సభ్యులు మహమ్మద్ జావేద్**




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని విస్మరించలేదని ఇప్పుడు కూడా అధికారంలోకి వచ్చిన తక్షణమే హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ కులాలు, మతాల పేరుతో రాజకీయం చేస్తుందని కాంగ్రెస్ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని తెలిపారు. తుక్కుగూడలో జరిగిన విజయభేరి సభకు నగరం నుండి భారీగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞత ధన్యావాదాలు తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ వడ్డేబోయిన నరసింహారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. యావత్ దేశం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా కావాలని చూస్తుందని అన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన నగర మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం మున్నేరు కాల్వొడ్డు ప్రాంతంలో గణేష్ నిమజ్జనాల ఏర్పాటును ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. భారీ క్రేన్లు, గజ ఇత గాళ్లు, సీసీ కెమెరాలు, స్తంభాలు, విద్యుత్ లైట్లు తదితర ఏర్పాట్లను చేస్తున్నట్టు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఈఈ కృష్ణాలాల్, ఏఈలు శ్యాం మనోహర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్టీల్ బ్యాంకును ప్రారంభించిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు మెప్మా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అన్ని రకముల శుభకార్యములకు అవసరమయ్యే స్టీల్ సామానులు కిరాయికి ఇవ్వబడతాయని, ప్లాస్టిక్ పేపరు వాడకాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ఈ స్టీల్ వాడకాన్ని తెస్తున్నట్లు డిఎంసి సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ నీరజ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 48వ డివిజన్ ఆటోనగర్ నందు ఖమ్మం ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాణిపాకం విఘ్నేశ్వర గణేష్ ఉత్సవాలకు గణపతి మండపమును ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం 1200 మందికి గణేష్ మాల ధారణ స్వాములకు అన్నదానం కార్యక్రమానికి హాజరై స్వయంగా స్వాములకు అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అసోసియేషన్ ప్రతినిధులు మహంకాళి మల్లికార్జున్, కేసగాని రవి, గంగవరపు శ్రీనివాసరావు, శ్యామేందర్ రెడ్డి, పాషా, ఏసురాజు పాల్గొన్నారు.

## బీఎంపీఎస్ పిలుపునిచ్చిన 22న మహా ధర్నాకు బీఎస్పీ మద్దతు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



గొర్రెల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జీఎంపీఎస్ పిలుపునిచ్చిన 22న కలెక్టరేట్ ధర్నాకి బీఎస్పీ మద్దతిచ్చి ఆందోళన పాల్గొంటున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర్రావు యాదవ్ తెలిపారు. బుధవారం ఖమ్మంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. యాదవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అరిగోస పెడుతున్నదని మండిపడ్డారు. గొర్రెల పంపిణీ పథకంలో వాటా ధనాన్ని ప్రభుత్వమే భరించాలని, డిడిలు వెనక్కు ఇచ్చి నగదు బదిలీ రూపంలో పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహూ, బీఎస్పీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా బాలికల విద్యాకేంద్రంలో బుధవారం వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న సుమారు 80 మంది విద్యార్థినిలకు సాధారణ వ్యాధులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని డా.పుల్లారెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీలు ఈశ్వరమ్మ, శ్యామలత, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, ఏఎన్ఎంలు కరుణ, వీరభద్రమ్మ, ఆశావర్కర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా షకీనా నియామకం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో జరిగినటువంటి కేసీఆర్ సేవాదళం ముఖ్య సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆశీస్సులతో సామాజిక సేవకురాలిగా, తెలంగాణ రాష్ట్ర కేసీఆర్ సేవాదళం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలిగా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఖమ్మం నగరానికి చెందిన షేక్ షకీనాని రాష్ట్ర కేసీఆర్ సేవాదళం అధ్యక్షులు, కేసీఆర్ సేవాదళం ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ అమీర్ నియమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాల కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యవర్గం, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి గడపగడపకి తీసుకెళ్తూ, కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల గెలుపుకొరకు



అహర్నిశలు పనిచేసే వారిని నియమించుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కేసీఆర్ సేవాదళం నుంచి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నటువంటి డాక్టర్ అమర్‌కి, అదేవిధంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, షేక్ షకీనా కేసీఆర్ సేవాదళం రాష్ట్ర నాయకురాలిగా నియామకం పట్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, ముస్లిం, మైనార్టీలు, నూర్బాష్ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

## ముక్క పురుగుల బెడదను నివారించాలని మేయర్‌కు వినతి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 32వ డివిజన్ మహేశ్వరి టవర్స్ పరిసర ప్రాంతంలోని డీసీఎంఎస్ గోడౌన్ నుండి విపరీతంగా ముక్క పురుగులు ఇండ్లల్లోకి చేరి చాలా ఇబ్బందులు పడుతున్నామని, ముక్క పురుగులు బెడదను పరిష్కరించాలని కోరుతు నగర మేయర్ పునుకొల్లు నీరజకి స్థానికులు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించారు. స్పందించిన మేయర్ ముక్క పురుగులు రాకుండా శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో సుగ్గల ఈశ్వర్లింగం, జగదీష్, నగేష్, నాగేశ్వరావు, డోన్ వన్ రవి, హిమవంతు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కోల్ వర్కర్స్‌కు అండగా ఉంటాం

**- అధికారపార్టీ**

**ఆగడాలను అడ్డుకుంటాం**

**- మణుగూరు మండల**

**అఖిలపక్ష పార్టీల నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 :*

మణుగూరు ఏరియా కోల్‌ట్రాన్స్ పోర్టు గుమాస్తాలు, ముఠావర్కర్లకు కొత్తఅగ్రిమెంట్లు చేయకుండా, వేతనాలు చెల్లించకుండా బీటీపీఎస్ కోల్‌కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మణుగూరు మండల అఖిలపక్ష రాజకీయపార్టీల నాయకులు అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారపార్టీ అండదండలతో గుమాస్తాలను, ముఠావర్కర్లను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అధికారపార్టీ అగడాలను అడ్డుకుంటామన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు కొత్త అగ్రిమెంటు చేసి వేతనాలు చెల్లించేవరకు అండగా



ఉంటామన్నారు. 30ఏళ్లుగా మణుగూరు ఏరియాలో గుమాస్తాలకు, ముఠావర్కర్లకు అండగా ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. రెండేళ్లుగా అధికారపార్టీ కోల్ ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్లతో మిలాకత్ అయ్యి కోల్‌వర్కర్లకు అగ్రిమెంటు చేయకుండా డబ్బులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అన్నిరకాల యూనియన్లను ఏరియాలో అధికారపార్టీ విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆరోపించారు. కోల్‌వర్కర్లకు అండగా పెద్దఎత్తున ఆందోళన చేసేందుకు కార్యాచరణ సిద్ధంచేసుకుంటున్నట్లు వారు తెలిపారు. అఖిలపక్షపార్టీల నాయకులు బొల్లోజు అయోధ్యాచారి, చందా సంతోష్ కుమార్, కాటబోయిన నాగేశ్వరరావు, మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఆర్.మధుసూదన్‌రెడ్డి, కూచిపూడి బాబు, కేవీరావు, వెలగపల్లి జాన్, లింగంపల్లి రమేష్, గద్దల శ్రీనివాసరావు, నర్సింహారావు, గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్టు నిత్యావసర సరుకుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 :*




మణుగూరు మండలం పగిడేరు గ్రామం ఎస్టీకాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వల్లపోగు నాగేశ్వరరావు కుటుంబానికి దానధర్మట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ట్రస్టు చైర్మన్ గంటా రాధ నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీలక్ష్మి, రజిత, స్వరూప, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పాదయాత్ర

**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ**

**నాయకులు పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 :*



కాంగ్రెస్‌పార్టీ గెలుపేలక్ష్యంగా గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని శివలింగాపురం, శ్రీరాంనగర్, గాంధీబొమ్మసెంటర్, మంగళిగట్టు, గణేష్‌బజార్, పాతమణుగూరు తదితర గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పేదోడికల నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు**

మణుగూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెశిబిరాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించి సంపూర్ణ మద్దతును తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేవీరావు, ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, వెంకట్రావుగౌడ్, టీవీసుబ్బారెడ్డి, తాటి భిక్షం, పల్లపు తిరుమలేష్, మాదాడి రాజేష్, చింతల కృష్ణ, శీలం రామకృష్ణ, తమ్మిశెట్టి సాంబ, ప్రశాంత్, అశోక్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని మండపం వద్ద అన్నదానం

*అశ్వాపురం, సెప్టెంబర్20, ప్రభాతవార్త.*

శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ యజమాని సామ వెంకటరెడ్డి నూతనంగా నిర్మించిన గృహం ముందు ఏర్పాటుచేసిన గణనాథుడికి బుధవారం కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన తనయుడు నితీష్‌రెడ్డి ఎంబీబీఎస్ పూర్తిచేయడం మరియు పుట్టినరోజు కావడంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, మొండికుంట, మల్లెలమడుగు, కుర్వాపల్లి కొత్తూరు, తుమ్మలచెరువు గ్రామాల నుండి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో వృత్తివిద్యా శిక్షణ పొందిన మహిళలకు బుధవారం సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచితశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఎన్నోరకాల సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వృత్తివిద్యా శిక్షణలు ఇప్పిస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, శివకుమార్, నరేష్, కవిత, సింగు శ్రీనివాస్, జాన్‌వెస్లీ, షాకీర తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన ఎంవోఈఎఫ్ అండ్ సీసీ తరుణ్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం కేంద్రప్రభుత్వ పర్యావరణ, అటవీమంత్రిత్వశాఖ విభాగం డైరెక్టర్(సైంటిస్ట్) ఎంవోఈఎఫ్ అండ్ సీసీ కత్తుల తరుణ్‌కుమార్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ గనిని సందర్శించి పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం కార్పోరేట్(ఎన్విరాన్‌మెంట్) జేవీఎల్ గణపతి, ఏరియా ఏజీఎం(ఈఅండ్ఎం) నర్సిరెడ్డి, ఏజీఎం(సివిల్) జి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, రాంబాబు, వీరభద్రుడు, కె.శ్రీనివాసరావు, రవికిరణ్, సీహెచ్ శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో 60కుటుంబాలు చేరిక

*అశ్వాపురం, సెప్టెంబర్20, ప్రభాతవార్త.*



మొండికుంట, రామచంద్రాపురం పంచాయతీలలోని వివిధ పార్టీలకు చెందిన 60కుటుంబాలు బుధవారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కేసీఆర్ అనతికాలంలోనే రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ స్థానానికి చేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, రామచంద్రాపురం, తుమ్మలచెరవు ఎంపీటీసీలు గాదె జయ, తాటి పూజిత, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



*పినపాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రం పినపాకకు చెందిన చామకూరి భగవంతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనల మేరకు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బుద్దరాజు నవీన్‌బాబు బుధవారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి పదివేల రూపాయలు అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబానికి సహాయం అందజేసిన విప్ రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ్మిశెట్టి రఘు, బ్రహ్మం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి నీతి ఆయోగ్ కార్యాచరణ నివేదికలు అందజేయాలి




*గుండాల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :*

మండల అభివృద్ధికి నీతి ఆయోగ్ పారీమీటర్ల ప్రకారం కార్యాచరణ నివేదికలు అందజేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. మండల పరిదిలోని రైతు వేధికలో బుధవారం యాస్పిరేషన్ బ్లాకు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నీతి ఆయోగ్ మండలాన్ని యాస్పిరేషన్ బ్లాకుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల అభివృద్ధికి గ్రామస్థాయిలో చింతన్ సివిల్ (గ్రామసభలు) నిర్వహించి ప్రజల నుండి సేకరించిన సమస్యలపై నివేదికలు తయారు చేసినట్లు చెప్పారు. అట్టి నివేదికలపై మండల స్థాయిలో నిర్వహించిన బ్లాకు సమావేశంలో ప్రజా ప్రతినిధులు అందజేసిన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికార్లను ఆదేశించారు. గ్రామస్థాయిలో గుర్తించిన సమస్యలతోపాటు ప్రజా ప్రతినిధులు సూచించిన 39 అంశాలపై నివేదికలు రూపొందించినట్లు తెలిపారు. నీతి ఆయోగ్ పారామీటర్లపై తయారు చేసిన నివేదికలను 25 వరకు రూపొందించి యాస్పిరేషన్ బ్లాకులో అప్‌లోడ్ చేయాలని అధికార్లను కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించి మండల అభివృద్ధికి కార్యచరణ నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మండల అభివృద్ధి ప్రణాళిక అనేది అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ జరిపే సంప్రదింపుల ప్రక్రియ అని చెప్పారు. సుస్థిర అభివృద్ధి అక్ష్యాలను సాధించడానికి ఈ సూచికలు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజలయొక్క భాగస్వామ్యం ప్రభుత్వ విభాగాలు పరస్పర సహకారంతో ప్రజల జీవితాల్లో మార్పును సాధించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. మండల అభివృద్ధి సూచికను తయారీలో భాగంగా పలితాలు సాధించే వ్యవస్థలను సృష్టంచడం పలితాలపై దృష్టపెట్టడం ఈ కసరత్తు యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. అభివృద్ధికి ఆటంకంగా వున్న కారణాలపై ప్రత్యేక దృష్టిసారించి కేంద్ర స్థాయిలో



సవాళ్ళను అధిగమించాలన్నారు. మండల అభివృద్ధి సూచికల యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను మెరుగు పర్చడంతో పాటు సేవలను అందించడంలో నాణ్యతను పెంపొందించడం ద్వారా ప్రజల జీవితాలను మెరుగు పర్చాలని చెప్పారు. రంగాల వారిగా గ్రూపులను ఏర్పాటు చేసామని ఒకొక్క రంగానికి ఒక్క గ్రూపు చొప్పున 9 గ్రూపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతీ గ్రూపు వారివారీ రంగాలలో బలాలు బలహీనతలు అవకాశాలు భయాలను గుర్తిచడం జరుగుతుందని చెప్పారు. రంగాల వారీగా విశ్లేషన కొరకు డయాగ్నస్టిక్ టూల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇన్‌పుట్ ఆధారంగా డయాగ్నస్టిక్ టూల్స్ ఉపయోగించడంద్వారా రంగాల వారిగీ విశ్లేషన చేస్తూ ప్రమాణిక సవాళ్ళను గుర్తించడానికి మెరుగుపర్చడానికి మండల అబివృద్ధి సూచికలు దోహదపడతాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లో నిబంధనల ప్రకారం సరిపడ గదులు ఉన్నాయా లేని పాఠశాలలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. అంగన్‌వాడీలకు నిర్దేవిత పరికరాలు, పోషన్ ఆమారం యొక్క స్టాకులను పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఆమార సరఫరాలో సమస్యమలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఆరోగ్య సూచికలవల్ల సమయానికి వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. బ్లాకు యొక్క అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వమించాలన్నారు. అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో మధుసూధన్‌రాజ్, జడ్పి సిఈవో విద్యాలత, సిఈవొ శ్రీనివాసరావు, సర్పంచ్ సీతారాములు, ఎంపిపి ముక్తి సత్యం, జడ్‌పిటిసి రామక్క, పిఎసియస్ చైర్మెణ్ మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీటీపీ ర్యాలీ




*ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్ ప్రబాతవార్త20:*

రాజకీయ కుట్రతో మూజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడిని అరెస్టు చేశారని ఇల్లందు నియోజవర్గ టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడవంశీ ఆరోపించారు. అయన అరెస్టును నిరసిస్తు బుధవవారం పట్టణంలోని గోవింద్ పెంటర్ నుంచచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కొత్తబస్టాండ్ మీదుగాబుగ్గవాగు, పాతబస్టాండ్, జగదాంబ సెంటర్ నుంచి ఆంబజార్ మీదుగా బుగ్గవాగు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగ వంశీమట్లాడుతూ, చంద్రబాబు, లోకేస్ చేస్తేన్న పాదయాత్రతో జనాలోన్ల పెరిగిన అదరణ చూసి ఓర్వలేక చంద్రబాబును అక్రమంగ అరెస్టు చేశారన్నారు. తండ్రీసీఎంగా ఉన్న సమయంలో లక్ష కోట్లు అవీనితికి పాల్పపడిన అంధ్ర ప్రదేశ్ సీఎం జగన్ 16 నెలలు జైల్లో ఉన్న విషయం మర్చిపోయ్యారన్నారు. ఏలాంటిఅవినీటి మరక లేకుండా చంద్రబాబు బయటికి వస్తారని ఆశాబావం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడిపుడి మోహన్‌రావు, కోటేశ్వరరావు, సత్యనారయణ, చాందవత్ రవమేస్, శ్యాం తీవారీ, నాగరాజు, సాల్మన్‌రాజ్, శివలింగయ్య, శ్రీహరి, మోహన్‌లోద్, వీరభద్రం, బాబు, గోపాలకృష్ణ, నవీన్, పోదిల శ్యామ్, సంజయ్, రాందాస్, వినీత్, జ్యోతి, శాంతి, లత, పూజ, లావణ్య, రమ్య తదితరులుపాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు రూ.26 వేతనం ఇవ్వాలి



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త20:*

అనేక సంవత్సరాలుగా వెట్టిచాకీరి చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు రూ.26 వేల, హేల్పర్లకు రూ.15 వేలు ఇవ్వాలని ఎన్డీ రాష్ట్ర నాయకుడు అవూనూరిమధు ప్రభుత్వాన్ని డిమూండ్ చేశారు. గతం కొన్ని రోజులుగా వారి నాయ్యమైన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ వారు చేస్తున్న నిరసన కార్యమ్రాలకు సంఫీభావంతెలిపారు. నాయ్యబద్ధమైన కోరికలను, తీర్చటంలో పాలక ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందన్నారు. ప్రక్క రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లకు హెల్పర్లకు అన్ని రకాల సదుపాయలను వర్తిపం చేస్తున్నరన్నారు. కనీసం రిటైర్‌మెంట్ సదుపాయలు కూడా కలిపించక పోవటం అనాయ్యమన్నారు. తక్షణమే ప్రభుత్వంచోరవ తీసుకోని వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుఎపాకుల నాగేశ్వరరావు, కోటన్న, నర్సంహరావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## 24 నుంచి ముక్తార్ పాష ముడో వర్థంతి వారోత్సవాలు



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రబాతవార్త20:*

ప్రజానాయకుడు జన హృదయ నేత ముక్తార్‌పాషా మూడో వర్థంతి వేడుకలను ఈ నెల 24 నుంచి 30 వరకు నిర్వహించనట్లు ఉమ్మడి ఖమ్మం, వరంగ్ జిల్లా ఏరియా కమిటీ నాయకుడు జే సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లనఉ ఆవిష్కరించారు. ఈ వారోత్సవాల్లో కార్మికులు, కర్షకులు, రైతు కూలీ నాయకులు, పెంకుఫ్యాక్టరీ కార్మికలు. నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రంలో రాసుద్దీన్, రవి, రాంసింగ్, మోకాళ్ళ రమేస్, సాంబ, కోండపల్లి శ్రీను, ఉపేందర్‌రావు, కాంతారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మీ పథకం కుటుంబంలో మహిళకు రూ.2500 నగదు

*టేకులపల్లి, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ ఆదివారం విజయభేరి సభలో ఆరు గ్యారెంటీ హామీలను ప్రకటించడం హర్షణీయమని, అందులో మహాలక్ష్మి పథకం కుటుంబంలో మహిళకు నెలకు రూ.2500 నగదును అందజేయడం జరుగుతందని కాంగ్రెస్ నాయకుడు ఆంగోత్ నామోదర్ నాయక్ అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు పెట్టుబడి ఆర్థితక సాయం, వరి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.15 వేల ఆర్థిక సహాయం, గృహ జ్యోతి పథతకంకింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేయనుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేసి ఈ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



*ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలో ఉన్న పాటశాలలో విద్యార్థులకు బుధవారం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. వారికి బహుమతులను అందించారు. డ్వాక్రా సంఘాల మహిళల ఆధ్వర్యంలో రంగోలీ పోటీలు జరిగాయి. విజేతలకు పంచాయతీ సెక్రటరీ మల్లేష్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.

## గణేషుడికి ప్రత్యేక పూజలు



*ఇల్లందు,అర్బన్,పెప్టెంబర్, ప్రబాతవార్త*

పట్టణంలోని 22,20,5 వార్డుల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను బుధవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. చైర్మన్ విఘ్నేశ్వరిడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యమ్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంకెపాక నవీన్, కటకం పద్మవతి, మొగిలి లక్ష్మి, వార రవి, కుమ్మరి రవీందర్, బిఆర్ఎస్ యువజన నాయకుడు మెరుగు కార్తీక్, సతీష్,, శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

# జోరు పెంచిన 'జారె'- విస్తృతంగా ప్రచారాలు

**దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ శాసనసభ అభ్యర్థులలో ఉత్కంఠత పెరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ కొన్ని నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించి దాదాపుగా నెలరోజులు దాటుతుంది. సమీప ప్రత్యర్ధి పార్టీగా చెప్పుకోబడుతున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటి వరకు ఎక్కడా కూడా తమ అభ్యర్థులను ప్రకటించలేదనే విషయం తెలిసిందే.ఐతే అశ్వారావుపేట నియోజక వర్గంలో మాత్రం అధికార పార్టీకి ఒకే ఒక్క అభ్యర్థి పోటీలో ఉంటే ఇంకా అధికారం చేపట్టని, వస్తుందో రాదో తెలియని కాంగ్రెస్ పార్టీలో మాత్రం బి ఫారమ్ కోసం నాలుగుస్థంభాలాట ఆడుతున్నారు. దీనిలో భాగంగానే బిఫారమ్ ఆశించే వ్యక్తులలో ఒకరైనటువంటి పొంగులేటి ప్రధాన అనుచర అభ్యర్థి జారె ఆదినారాయణ తన ప్రచార జోరును పెంచుతూ ప్రతి నిత్యం గ్రామీణ ప్రజలలో మమేకమై తిరుగుతున్నాడంటూ తన అనుచరుల ద్వారా తెలుస్తుంది. ఈ నెల 17 న



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేసిన విజయభేరి సభకు అత్యధికంగా ప్రజలు తరలి వెళ్ళడంతో కాంగ్రెస్ పార్టీ అభిమానుల్లో, బిఫారమ్ ఆశించే ఆశావహుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. నాటినుండి నేటి వరకు ఎవరికి వారే టిక్కెట్ వస్తుందని భ్రమిస్తూ పల్లె గ్రామాలను, ఫంక్షన్‌లను, పరామర్శలను వదలడం లేదు. ఒకరు తూర్పు భాగం కవర్‌చేస్తే, మరొకరు పడమర, ఇంకొకరు దక్షిణం, నాలుగో వారు ఉత్తరం వైపు ఉన్న పల్లె గ్రామాలనంటిని చుట్టి వస్తున్నారు. తాజాగా సోనియా గాంధీ ప్రకటించిన ఆరుపథకాలను గండుగులపల్లి గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు, తొలి టిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్ధి, కాంగ్రెస్ టిక్కెట్ ఆశిస్తున్న ప్రస్తుత ఆశావహుడు జారే ఆదినారాయణ మాత్రం రాత్రి పగలు విరామం లేకుండా ప్రతతి మారుమూల పల్లెల్లో సైతం తన అనుచర టీమ్ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేయడంలో కృతనిశ్చయంతో పరుగులు తీస్తున్నారు. ఈ సందర్భంగా జారెను పలకరించిన సమయంలో టిక్కెట్ తనకే వస్తుందనే నమ్మకంతోనే ప్రచారం చేస్తున్నారా...? అని ప్రశ్నిస్తే..బదులుగా చిరునవ్వుతో సమాధాన మిస్తూ ..కాధన్నా... ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ టిక్కెట్ ఎవరికి వచ్చినా పథకాలు మాత్రం ఇవేగా... వీటి ద్వారనే ఓటును సాధించుకోవాలికదా... టిక్కెట్ ఎవరికి వచ్చినా .నా ప్రచారం వృధా కాదు కధా.. అందరికోసం ,కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడుతున్నా ంటూ సమాధానం ఇవ్వడం అక్కడి వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఏది ఏమైనా నూతన ఒరవడితో ప్రజల మనస్సులను గెలుచుకోవడం కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారన డంలో అతిశయోక్తి ఏముంది.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో దమ్మపేటలో చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం దీక్షా శిబిరం వద్ద నాయకులు మాట్లాడుతూ గత 29ఏళ్ళుగా పోరాటం చేస్తున్నప్పటికి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి గెలిచాక విస్మరిస్తున్నాయని అన్నారు. బిజెపి అదికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినా ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

## గొల్లగూడెంలో ఉచిత పశువైద్య శిబిరం

**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో బుధవారం వైరా డిఎల్‌డిఎ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ తోట నాగమణి, ఎంపిటిసి యాట్ల సావిత్రిల చేతుల మీదుగా ప్రారంబించారు. కాగా ఈ శిబిరంలో 25 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 15 పశువులకు సాధారణ చికిత్సలు, 15 దూడలకు నట్టల నివారణ మందును అందజేశారు. అదే విధంగా రైతులకు మినరల్ మిక్సర్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టరన రమేష్ బాబు, గోపాలమిత్ర ఆర్‌చిన్నయ్య, ఇ వీరు, టి జక్కయ్య, శ్రీను, దీపక్, గ్రామ పెద్దలు రావుల సహదేవుడు, యాట్ల రామదాసు, రావుల రవి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరశిస్తూ మండల పరిధిలోని గుత్తవారిగూడెం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన మహిళలు, యువకులు భారీ ఎత్తున కొవ్వొత్తులు పట్టుకొని చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిమల్ల రాజా, శ్రీను, సురేష్, పర్శిక మారేష్, కందిమల్ల కేశవరావు, తిరువీధుల జేమ్స్, రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడి అరెస్టును నిరశిస్తూ ర్యాలీ




**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ అదినేత, మాజీ ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరశిస్తూ మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు తదితరులు మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు కాట్రం స్వామిదొర, జనసేన నియోజకవర్గ నాయకులు డేగల రామచంద్రరావు, నార్లపాటి శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, మల్లం రామకృష్ణ, అయ్యప్ప, అడ్డూరి అనిల్, క్రాంతి కుమార్, కాంగ్రెస్ నాయకులు సుంకవల్లి వీరభద్రం, ముప్పిడి శ్యామ్ సుధాకర్, నార్లపాటి సుమతి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో పలు డిమాండ్‌ల సాధనకై సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను ఆయన పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి సేవలందించారని, వీరికి ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతో పాటు ఇతర డిమాండ్‌లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రరావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, నాగేంద్ర, శ్రీనివాస్, మోహన్, భూక్యా ప్రసాదరావు, వెంకటేశ్వరావు, రాంబాబు, మంగరాజు అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.




## డీలర్ ధర్మేంద్రను పరామర్శించిన ఎంఎల్ఏ



**దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

పట్టణానికి చెందిన ప్రైవేట్ రేషన్‌షాపు డీలర్ దారా ధర్మేంద్ర ను ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పట్టణంలోని తన స్వగృహంలో బుధ వారం పరామర్శించారు.ఇప్పటి వరకు ఖమ్మం వినాయక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొంది మంగళవారం రాత్రి పట్టణానికి చేరుకున్న దర్మేంద్ర కుటుంబసభ్యులను వివారాలు అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజుల క్రితం నాచారంలోని మరొక ప్రైవేట్ రేషన్ దుకాణంలో నిత్యవసరాలు విక్రయించి స్వగ్రామమైన దమ్మపేట కు ద్వి చక్రవాహనంపై తిరిగి వస్తుండగా మార్గమధ్యంలోని ముష్టిబండలో రహదారిపై అడ్డుగా వచ్చిన ఓ వ్యక్తిని తప్పించబోయి ప్రక్కనే ఉన్న కాలువలో పడినట్లు బంధువులు తెలిపారు. తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావం జరిగింది. వెంటనే స్థానికుల సమాచారం మేరకు ప్రైవేట్ వాహనంలో ఖమ్మం వైద్యశాలకు తరలించారు. మూడు రోజులపాటు అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడినట్లు బంధువుల సమాచారం. కాగా మంగళవారం ఉపశమనం పొందడంతో పట్టణంలోని తన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ , జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, జంగాలసర్వేశ్వరరావు,పానుగంటిచిట్టి,యార్లగడ్డబాబు, పరామర్శించారు.

## చలమప్పగూడెం పాఠశాలకు ఫర్నీచర్ వితరణ



**దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

మండలంలోని చలమప్పగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు నోష్ ల్యాబ్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాదు డైరెక్టర్

సత్యనారాయణరెడ్డి సుమారు రూ. 2 లక్షల 5 0 వేల విలువగల 20 డ్యుయల్ డెస్క్ బేంచెస్, ఎస్‌టైప్ చైర్స్, మూడు ప్లేయిన్ ఐరన్ అలమరలు, రెండు స్టోరేజ్ ర్యాక్స్, రెండు టీచర్ టేబుల్స్‌ను బుధవారం వితరణ చేశారు వీటిని నాచారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జగపతి ప్రారంభించారు. ఈయన ఉపాధ్యాయ బధిలీలో భాగంగా బుధవారం ప్రారంభించారు. పట్వారిగూడెం నుండి బధిలీపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాచారంలో చేరి తొలిసారిగా చలమప్పగూడెం వచ్చిన సందర్భంగా చలమప్పగూడెం పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చలమప్పగూడెం ప్రధానోపాధ్యాయులు పీడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ ధార నర్సింహారావు, ఎస్ఎంసీ చైర్మన్ బండారు వెంకటేశ్వరావులు పాల్గొన్నారు.

చలమప్పగూడెం సిబ్బందిచే టైలు, బెల్ట్‌లు, ఐడీ కార్డులు విద్యార్థినీ, విద్యార్థులకు అందించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ భౌతికరూపం గురించి, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు చేసే కృషిని కొనియాడారు. పాఠశాలకు రూ. 2 లక్షల 50వేల విలువగల ఫర్చీర్‌ను అందించిన నోస్ సంస్థ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డికి పాఠశాల ప్రధానోపాద్యాయులు పీడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమ్రంలో పాఠశాల సిబ్బంది కృష్ణారావు, రవి బాబు, శ్రీను, శంకర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వాహణలో నిర్లక్ష్యం వహించవద్దు

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి



*కారేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :* గ్రామ పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు నిర్లక్ష్యం వహించవద్దని ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేసేలా బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో ఎస్ చంద్రశేఖర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయితీ కార్యదర్శుల రివ్యూ సమావేశం నిర్వహించారు. పంచాయితీలలో జరుగుతున్న వివిధ రకాల పనులను నిర్వహణ ఏలా ఉందనే అంశంపై ఆరా తీశారు. ప్రధానంగా నూతనంగా గ్రామ పంచాయితీ కార్యాలయాల నిర్మాణ పనులు ఏలా జరుగుతున్నాయనే విషయాన్ని సంబంధిత కార్యదర్శుల ద్వారా వివరణ అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ప్రోగ్రెస్ ఏలా ఉందనేది సమీక్షించారు. అదే విధంగా పంచాయితీలలో ప్రధానంగా పారిశుద్ధ్యం నిర్వహణ తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... పంచాయితీలలో చెత్తా, చెదారాన్ని ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు రతలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినిత్యం పంచాయితీ ట్రాక్టర్ గ్రామ పంచాయితీలో తిరుగుతూ చెత్త లేకుండా చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించేలా చూడాలన్నారు. రహదారి మార్గాల్లో వేయరాదని, బోర్డులు పెట్టిన ప్రాంతాల్లో ఎవరైనా అతిక్రమించితే జరిమానా విధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## పంచాయితీ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభం



*కారేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :* సింగరేణి మండల పరిధిలోని భజ్యాతండా గ్రామ పంచాయితీ కార్యాలయ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమైయ్యాయి. నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బానోత్ సంధ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. గతంలో ఉమ్మడి విశ్వనాథపల్లి గ్రామ పంచాయితీలో ఉన్న భజ్యాతండాను కొత్త గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేశారు. కార్యాలయ నిర్మాణం కోసం ఐటీడీఏ నిధుల నుండి రూ. 20లక్షలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధ్యా రామదాస్ మాట్లాడుతూ... గ్రామ పంచాయితీలో అంత రహదారులకు సీసీ నిర్మాణం పనులు పూర్తి అయినట్లు తెలిపారు. పంచాయితీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామన్నారు. నూతనంగా పంచాయితీ ఏర్పడడంతో ప్రభుత్వం మంజూరు చేసని రూ. 20లక్షల వ్యయంతో నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా గ్రామ పంచాయితీలో హరితహారం కార్యక్రమం క్రింద నాటిన ప్రతి మొక్కను పరిక్షించడంతో పాటు రహదారులకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాందాస్ పాల్గొన్నారు.

# మహాకోటలో కొలువుదీరిన గణనాదుడు





*కారేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :* మహాకోట సెట్టింగుతో కొలువుదీరిన గణనాథుడు గణేష్ మండపం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతినిత్యం సాయంకాలంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేయడంతో మండలంలోని ప్రత్యేకతను సంతరించుకుంది. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఒకే సాయి ఆధ్వర్యంలో సూర్యతండాలో కోటని తలపించేలా గణనాథుడి మండపం ఏర్పాటు చేశారు. మండలంలో కనివిని ఎరగని రీతిలో మహా లంబోదరుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు గణేష్‌ని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇంటే కాకుండా ఒకే సాయి 9రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 5 రోజుల పాటు నిర్వహించే మహా డాన్స్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నగదు బహుమతుల ప్రోత్సాహాన్ని ఏర్పాటు చేశారు. మొదటి బహుమతి రూ. 10వేలు, 2వ బహుమతి రూ. 7వేలు, 3వ బహుమతి రూ. 5వేలు, 4వ బహుమతి రూ.3వేలు, 5వ బహుమతి రూ. 2వేలు ఇచ్చే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డాన్స్ కార్యక్రమాల్లో పాల్గొనే యువతి, యువకులు, చిన్నారులు, గణనాథుని మండపం వద్ద పేరు నమోదు చేసుకోవాలని ఒకే సాయి కోరారు.

# ఉత్తమ బోధనతోనే విద్యార్థుల్లో మౌలిక విద్యా సామర్థ్యాలు సాధించవచ్చు

## డిఇఒ సోమశేఖరశర్మ



*కొణిజర్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:* కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో గ్రేస్ ప్రాథమికోన్నత పాఠశాలలో నాల్గో ఉన్నతి, లక్ష్య చివరి గణితం, సాంఘిక శాస్త్రాల ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఈ శిక్షణ కార్యక్రమాన్ని మంచిగా వినియోగించుకొని విద్యార్థులకు మౌళికమైన గణిత సామర్థ్యాలు, అలాగే సాంఘికశాస్త్రంలోని విషయ అవగాహన తదితర విషయాంశాల్లో అభ్యసన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, పీరియడ్, యూనిట్ ప్రణాళికలకు అనుగుణంగా బోధనోపకరణాల సహాయంతో విద్యార్థుల మౌళిక తరగతి సామర్థ్యాలు గణితం, సాంఘికశాస్త్రాల్లో సాధించేందుకు కృషి చేయాలని శిక్షణార్థులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నాల్గో విడతలో 175 మంది ఉపాధ్యాయులు శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె.రవికుమార్, రాష్ట్ర పరిశీలకులు శ్రీధరాచార్యులు, కోర్సు డైరెక్టర్, మండల విద్యాశాఖ అధికారి మోదుగు శ్యాంసన్, కోర్సు కోఆర్డినేటర్లు వి.శ్రీనివాసరావు, డి.పుల్లయ్య పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్‌లుగా గణితశాస్త్రంకు మువ్వా ప్రసాద్, టి.ఉపేంద్రయ్య, కె.చంద్రశేఖర్, ఎండి.మౌలాని, సాంఘిక శాస్త్రంకు రిసోర్స్ పర్సన్‌గా కృపా బాలనందం, బి.శేషయ్య, వి.చంద్రశేఖర్, సిహెచ్.నవీన్‌కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

## గన్నవరం పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు

*వైరా, సెప్టెంబర్20, ప్రభాతవార్త:*



స్వచ్ఛతహి సేవ 2023లో భాగంగా బుధవారం వైరా మండలం గన్నవరం జెడ్పిహెచ్ఎస్ చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. చిత్రలేఖన పోటీలను గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి సందర్శించి విద్యార్థులను అభినందించారు. చిత్రలేఖనంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన శ్రీలక్ష్మి, రుచితలతో పాటుగా పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి నాగశ్రీ, ఉపాధ్యాయులు భవాని, రామకృష్ణస్వామి, కళావతి, గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్‌రెడ్డి, రామకృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్



*వైరా, సెప్టెంబర్20, ప్రభాతవార్త:* వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపాల్ కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వైరా పట్టణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్2 గాంధిజయంతి పురస్కరించుకొని మున్సిపాలిటీలో పారిశుధ్య లోపాన్ని నివారించేందుకు వార్డుల వారీగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కోటయ్య, పాలకవర్గ సభ్యులు, మున్సిపాల్ సిబ్బంది, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి



*వైరా, సెప్టెంబర్20, ప్రభాతవార్త:* రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ సుమారు 73వేల మంది పనిచేస్తున్నారని, ఇట్టి వర్కర్స్ పూర్తిగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని, ఆ వర్కర్స్‌ను పర్మినెంట్ వర్కర్స్‌గా చేయాలని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఎమ్మెల్యే పిఏకి వినతిపత్రం ఇచ్చారు. సమాన పనికి వేతనం చెల్లించాలని, కనీస జీతం నెలకు రూ.26వేలు తగ్గకుండా ఇవ్వాలని, అదేవిధంగా అహర్నిశలు పనిచేస్తున్న వర్కర్స్‌ని క్రమబద్ధీకరించాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కలిసపంచి వారికి న్యాయం చేకూర్చాలని పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, రాష్ట్ర నాయకురాలు లలిత, విద్య, రాజ్యం, సుమిత్ర, శ్రీదేవి, జూలురుపాడు, వైరా, ఏన్కూరు, కొణిజర్ల మొదలైన సెక్టార్ల వారు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వైరాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



*వైరా, సెప్టెంబర్20, ప్రభాతవార్త:* లీలాసుందరయ్యనగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు ఏర్పాటుచేసిన చిన్నారుల మోడలింగ్ ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి సాంస్కృతిక కళా ప్రదర్శన నిర్వహించడం భక్తులకు మంచి ఆనందాన్ని కలిగించిందన్నారు. చిన్నారులు చేసిన వేషధారణ ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు, మహిళలకు కమిటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు సంఘీభావంగా నాయకుల ర్యాలీ



**తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తల్లాడలో మాజీ టిడిపి శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రాజకీయాలకతీతంగా సంఘీభావ ర్యాలీలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



వేసి, నివాళులర్పించారు. ప్ల కార్డులు చేతబట్టి, క్రొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తూ జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ర్యాలీలో పాల్గొన్నారు. తల్లాడలో టిడిపి నామమాత్రంగానే ఉన్నా అన్ని పార్టీలో కూడా టిడిపిలో పనిచేసిన నాయకులే ఉండగా వారు చంద్రబాబుపై ఉన్న మమకారం వల్లో లేక అరెస్టు జరిగిన తీరు వల్లో తెలియదు గాని నాయకులతో పాటు వ్యాపార వర్గాలకు చెందిన వారు కూడా ర్యాలీలో పాల్గొని చంద్రబాబుపై ఉన్న అభిమానం చాటుకున్నారు. ర్యాలీకి అగ్రభాగాన జిల్లా టిడిపి అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్, మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి రామనాథం, జక్కంపూడి కృష్ణమూర్తి మాట్లాడుతూ కావాలనే కుట్రతోనే మూడేళ్ళ క్రితం నమోదైన కేసును ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే అరెస్టు చేయటం దుర్మార్గమైన చర్య అని, దీనిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి నాగన్న, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, గణేశుల రవి, సరికొండ అప్పలరాజు, పైడిపల్లి రవి, కోడూరి రాము, రాయల నరసింహారావు,



కొమ్మినేని రాము, రావూరి రవి ప్రసాద్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దూపాటి నరేష్ రాజు, దుగ్గిన్ని వెంకటేశ్వర్లు, మారెళ్ళ మల్లిఖార్జున్, యలమంచి వెంకటేశ్వర్లు, పోతురాజు కోటయ్య, తవిడిశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమంతా సీహెచ్‌పీని తనిఖీ చేసిన సింగరేణి డైరక్టర్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

కొత్తగూఎం సింగరేణి ఏరియా పరిధిలోని జేవీఆర్ ఓపెన్ కాస్టు, మరియు కిష్టారం ఓపెన్ కాస్టులలో ఉత్పత్తి అయ్యే బొగ్గును రైలు మార్గం ద్వారా సరఫరా చేయడానికి సమంతా కంపెనీ చే ఏర్పాటు చేసిన ఈ సీహెచ్‌పీని (కోల్డ్ హ్యాండ్ ప్లాంట్ ) సింగరేణి డైరెక్టర్ (ఇఅండ్ఎం), డి. సత్యనారాయణరావు బుధవారం తనిఖీ చేశారు. పై ఓసీల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గు రవాణాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం కోల్డ్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద బొగ్గు అన్‌లోడే చేసేప్పుడు వచ్చే సమస్యల గురించి సంబంధిత అధికారులతో డైరెక్టర్ సత్యనాయణ



చర్చించడం జరిగింది. అలాగే ప్రైమరీ కోల్ క్రషర్ ఏరియాను తనిఖీ చేయడం జరిగింది. జేవీఆర్ సీహెచ్‌పీలోని డిస్‌చార్జి పాయింట్లను తనిఖీ చేసి అక్కడి నుండి వచ్చే దుమ్ము దూలి ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు డైరెక్టర్ సత్యనారాయణ సూచనలు ఇవ్వడం జరిగింది. తనిఖీ అనంతరం సంబంధిత అధికారులతో పరిపాలన బిల్డింగ్‌లో సమావేశం ఏర్పాటు చేసి బొగ్గు లోడింగ్ అన్‌లోడింగ్ సమయాలలో దుమ్ము ,దూలిని బయటకు రాకుండా పరిష్కరించాలని తదితర సమస్యల గురించి అధికారులతో డైరెక్టర్ సత్యనారాయణ చ ర్చించడం జరిగింది.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. సాలెం రాజు, కార్పొరేట్ జనరల్ మేనేజర్ డి.సూర్యనారాయణ, ఎస్ఓ -2 జిఎం జివి కోటిరెడ్డి, ఏజిఎం(సివిల్) సిహెచ్ . రామకృష్ణ, సమంతా సిహెచ్‌పి ఇంచార్జి కె. సోమశేఖర్, సెక్యూరిటీ సినియర్ ఆఫీసర్ రమణారెడ్డి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జేవీఆర్ ఓసీని సందర్శించిన ఢిల్లీ డైరెక్టర్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెగళరావు ఓపెన్ కాస్టు గనిలో పర్యావరణ పరిరక్షణ అమలు తీరును కేంద్ర అటవీ మంత్రిత్వ పర్యావరణ పరిరక్షణ శాఖ డైరెక్టర్ న్యూఢిల్లీ కత్తుల తరుణ్ బుధవారం సందర్శించారు. అనంతరం ఈ ఉపరితల గనిలో పర్యావరణ పరిరక్షణ గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిస్థితుల గురించి సంబంధిత అధికారులకు డైరెక్టర్ తరుణ్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఓసీలో నిర్వహిస్తున్నటువంటి పర్యావరణ పరిరక్షణ రికార్డులకు పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. సాలెం రాజు, ఎన్విరాన్మెంట్ జిఎం. జేవిఎల్ గణపతి, జేవీఆర్,కిష్టారం ఓసీల ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, నర్సింహారావు, ఎస్ఓటు జిఎం జి. కోటిరెడ్డి, ఎన్విరాన్మెంట్ మేనేజర్ సత్యనారాయణ, ఎజిఎం సివిల్ సిహెచ్



రామకృష్ణ, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ శాఖ నుండి రవి కిరణ్, సీహెచ్. శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, జేవీఆర్ ఓసీ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ సంతోష్ అధికారుల పాల్గొన్నారు.

# బెటాలియన్‌ను సందర్శించిన అడిషనల్ డీజీపీ

**సత్తుపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండల పరిధిలోని బి. గంగారం 15వ గిరిజన బెటాలియన్‌ను రాష్ట్ర ప్రత్యేక బెటాలియన్ అధనపు డీజిఇ స్వాతి లక్రా ఐపిఎస్ బుధవారం సందర్శించారు. ఆమె బెటాలియన్‌లో నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ సంపును, ఏకలవ్య వెల్ఫేర్ కాంప్లెక్స్ ఆఫీసను, టూ వీలర్స్ వెహికిల్స్ షెడ్, మినీ గెస్ట్‌హౌస్, నర్సరీలను స్వాతి లక్రా ప్రారంభించారు. అనంతరం బెటాలియన్‌లోని బీటిసి ట్రైనింగ్ సెంటర్‌ను, బెటాలియన్ మైన్ ఆఫీస్, బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లను ఆమె సందర్శించారు. అనంతరం దర్బార్ కార్యక్రమంలో సిబ్బందితో పాల్గొని వారి సమస్యలను స్వాతి లక్రా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని స్వాతి లక్రా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో కమాండెంట్ పి. వెంకట రాములు, కల్లూరు ఏసిపి బొజ్జా రామనుజం, అసిస్టెంట్ కమాండెంట్ ఆర్. నాగేశ్వరరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త

## స్వచ్ఛత గ్రామాలుగా తయారుచేయండి



**కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**


కల్లూరు మండల పరిధిలోని గ్రామాలను స్వచ్ఛత గ్రామాలుగా తయారు చేయాలని ఎంపిడిఓ రవికుమార్ సర్పంచ్‌లను, ప్రజలను కోరారు. కల్లూరు మండల పరిధిలోని కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు, ఆయా గ్రామాల ప్రజలకు, స్థానిక ఉద్యగులకు, గ్రామాలలో చెత్తా చెదారం లేకుండా, నీరు నిల్వ లేకుండా గ్రామాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉంచాలని అవగాహన కల్పిస్తూ, స్వచ్ఛతపై వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, చెన్నూరు సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రముఖులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుండి ఈ కార్యక్రమాలు పాఠశాలలు, గ్రామపంచాయితీ కార్యాలయాలు, కళాశాలలు కూడలి ప్రాంతాలలో అవగాహణ కల్పిస్తున్నట్లు ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి క్రీడలను బుధవారం జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ లక్కినేని నీరజ, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్‌లు పాల్గొని ప్రారంభించారు. ఖో ఖో, కబడ్డి, వాలీబాల్ పోటీలను విద్యార్థినీ విద్యార్థులకు రెండు రోజుల పాటు ఈ క్రీడలలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, వీరరాఘవయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## గణేశునికి ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ తూము దంపతులు



**తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో గల శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయంలో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశునికి బుధవారం సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుని ఆశీస్సులతో వర్షాలు కురవాలని, పంటలు పండి ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, కళ్యా ణపు కృష్ణయ్య, చెరుకూరి గోపాలరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి నూతనకల్ అధ్యక్షులు తమ్మినేని పాపారావు, కళ్యాణపు బాబు, శెట్టిపల్లి చంద్రయ్య, బలవంతపు లోకేశ్వరరావు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## శాఖాహారంతోనే ఆరోగ్య భారత్, ఆయుష్మాన్ భారత్



*కొణిజర్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా ఈ నెల17 నుండి అక్టోబర్2వ తేదీ వరకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా కొణిజర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ యాస సురేష్ పాల్గొని మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు ఆరోగ్య సూత్రాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఒకటి శాఖాహారం, రెండోది ధ్యానం మాత్రమేనని పేర్కొన్నారు. శాఖాహారంలో కొలెస్ట్రాల్ ఉండదు కావున గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని, అలాగే దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా పడుకోవచ్చని, ఆహారం వలన చెడు కొలెస్ట్రాల్ పెరిగి సంబంధిత సమస్యలతో పాటు దీర్ఘకాలిక అవకాశం ఉందని తెలిపారు. అలాగే ధ్యానం వలన మానసిక ప్రశాంతతో పాటు బిసి, షుగర్, వివిధ అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని, భారతదేశంలో అత్యధికంగా బిసి, షుగర్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నారని, ఇటువంటి సమస్యలకు కాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ తమ జీవన విధానాన్ని మార్చుకొని మంచి మంచి పోషకాహారంతో పాటు శాఖాహారాన్ని తీసుకుంటూ చెడు అలవాట్లు అనగా ఆల్కహాల్, సిగరేట్, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉంటూ తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్‌గా వచ్చే డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వైరస్ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవడం మాత్రమే కాకుండా శాఖాహార భారత్ ఆరోగ్య భారత్ ఆయుష్మాన్ భారత్ సాధించవచ్చని సూచించారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అడిషనల్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి పి రాంబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకూ వచ్చిన ఎన్నికల దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రజాప్రతినిదులు వివరించారు. మీ యొక్క పార్టీల ఏజెంట్‌లను నియమించుకోవాలని తెలిపారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు కృష్ణప్రసాద్, ముజాహిద్, జగదీశ్వరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి ప్రభాకర్, జి రామకృష్ణ, బండి పుల్లారావు, కత్రం స్వామి, చిరంజీవి, రఫీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

ఈ నెల 23,24 తేదీలలో ఖమ్మం నగరం లోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగనున్న జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ పిలుపు నిచ్చారు. బుధవారం జరిగిన డివైఎఫ్ఐ సమావేశంలో మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల ప్రారంభ సందర్భంగా 23వ తేదీ ఉదయం 'మణిపూర్ మారణకాండ- దేశ రాజకీయ ముఖచిత్రం' అనే అంశం పై సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సెమినార్‌కు ప్రధాన వక్తగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కేఎస్ లక్ష్మణరావు హాజరౌతారని ఆయన చెప్పారు. అలాగే, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, బిగ్‌టివి ఎడిటర్ ఇన్‌ఛీఫ్ పివి శ్రీనివాసరావు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ వక్తలుగా ప్రసంగించనున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు, పలువురు డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో చేతి పంపునకు మరమ్మత్తులు

*కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం లో చేతి పంపుకు బుధవారం మరమ్మత్తులు నిర్వహించారు. బోరు మరమ్మత్తులకు గురికావడంతో అట్టి విషయాన్ని స్థానిక యువకులు పంచాయితీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించి పాలకవర్గ సభ్యుల సూచనల మేరకు బోరుకు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకవచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, రమేష్, పంచాయితీ ఉద్యోగులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి వాసి విజయకుమార్‌కు డాక్టరేట్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి గ్రామంకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.విజయకుమార్ ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గ్రంధాలయ శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న పి.విజయ కుమార్ ఉస్మానియా యూనివర్శిటీ నుండి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్కే పవన్‌కుమార్ పర్యవేక్షణలో ఇన్ఫర్మేషన్ లిట్రసీ ప్రోగ్రామ్స్ ఇన్ లైబ్రరీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ ఏస్టడీ అనే సిద్ధాంత గ్రంధానికి గాను డాక్టరేట్ పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.విజయకుమార్‌కు డాక్టరేట్ లభించడంపట్ల పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులతో పాటు నేలకొండపల్లి గ్రామంకు చెందిన పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా యూనివర్శిటీ అధ్యాపకులకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధపాలకులకు, తన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.




## దళితుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

దళితుల సమస్యలను పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కేవిపిఎస్ రాష్ట్ర నాయకుడు పాపెట్ల సత్యనారాయణ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం సంఘం కార్యాలయం నందు కేవిపిఎస్ సమావేశంలో మాట్లాడుతూ దళితబంధు పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో ఓట్లు దండుకునేందుకు కుట్ర చేస్తోందని విమర్శించారు. గ్రామాలలో అరకొరగా దళితబంధు యూనిట్లు మంజూర్ చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. దీని వలన దళితుల జీవితాలలో ఎటువంటి మార్పు రాలేదని , అర్హులైన దళితులు అందరికి దళితబంధు యూనిట్లు మంజూర్ చేయాలని, వెయ్యి యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలని, ఇళ్ళ స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కేసిఆర్ చేస్తున్న మోసాలను విస్తృతంగా ప్రచారం చెయ్యాలని చెప్పారు. అక్టోబర్ 4వ తేదీన కేవిపిఎస్ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో జరుగనున్న మండల స్థాయి కేవిపిఎస్ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, బొడ్డు మధు, బొడ్డు వీరయ్య, మహేష్, కూరపాటి ప్రసాదు, సత్యనారాయణ, పెదపాక భాస్కరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాస్తారోకో




*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తూ గత 8 రోజులుగా పిఎస్సార్ సెంటర్ నందు చేస్తున్న రిలేనిరాహారదీక్షలలో భాగంగా బుధవారం స్థానిక ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని, చట్టబద్ధత కల్పించాలని వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నియోజకవర్గం ఇంచార్జ్ చింతిరాల నాగభూషణం, మండల ఇంచార్జ్ పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ వెంకన్న, మాదాసు వెంకన్న, శ్రీకాంత్, హనుమంతరావు, వడ్లమూడి ప్రసాదు, వంగూరి వెంకన్న, కిన్నెర రమేష్, కుక్కల బాలు, కుక్కల సామేలు, తోళ్ళవిష్ణు పాల్గొన్నారు.

## సమస్యల పై పోరాటాలను ఉధృతం చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై నిత్యం అధ్యయనం చేస్తూ పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఎం అనాసాగరం, కొరట్లగూడెం జోన్ కన్వీనర్‌లు గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. బుధవారం అనాసాగరం, కొరట్లగూడెం గ్రామాలలో పార్టీ జోన్ కమిటీ సమావేశాలలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని విమర్శించారు. ఈ సమావేశాలలో కేవి రామిరెడ్డి, సిరికొండ ఉమామహేశ్వరి, డేగల వెంకటేశ్వరరావు, బండి రామమూర్తి, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, శివరాజు, గురజాల వెంకటేశ్వర్లు, మీగడ లింగరాజు, దండ సూర్యనారాయణ, బొడ్డు మధు, సిరికొండ నాగేశ్వరరావు, కూరపాటి ప్రసాదు, పాపినేని బాబు, గాదె వెంకటేశ్వర్లు, రవీంద్రబాబు, కిరణ్, వీరయ్య, డేగల హరిప్రసాదు, మంకెనపల్లి క్రాంతి, సిరికొండ వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

*కొణిజర్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఖమ్మం కలెక్టరేట్ వద్ద జేఏసి ఆధ్వరనయంలో అంగన్‌వాడీ నిరవధిక దీక్షకు మద్దతుగా కాంగ్రేస్ పార్టీ తరపున సంఘీభావం తెలుపుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రేస్ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలని, ప్రమాదభీమా సౌకర్యం రూ.5లక్షలు కల్పించాలని అన్నారు. గత 9 రోజులు నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడంపై అంగన్‌వాడీ కార్యకర్తలపై వైరా ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, గడల నరేంద్ర నాయుడు, ఊటుకూరు రంజిత్, కటుకూరి నర్సింహారావు, పాపగంటి చిన్నబాబు,



పూనాటి బాబురావు, బండారు శ్రీను, దొడ్డా బాబు, కావూరి శ్రీను, పదిమల నరేష్, వివిధ పార్టీల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**





**ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ః**
రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన అబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి మీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్న తాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ, జి.ఓ.58,59 గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్లు సత్య ప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందని, అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారీగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూమలలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం జి.ఓ.నం.58,59 ద్వారా అవకాశం కల్పించి 58 లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని, 59 క్రింది దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జి ఓ నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్దీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాస స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసుందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేసి మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పాటు సంపద వనాల క్రింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఆ సమీక్షలో జిల్లా అటవీ శాఖ అధికారి సిదార్ధ విక్రమ్ సింగ్, డిఅర్డిఓ పి.డి. విద్యాచందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సరిత, జిల్లా ఉద్యనవన శాఖ అధికారిణి అనసూర్య, జడ్.పి.సి.ఇ.ఓ.వి.వి. అప్పారావు, పిఅర్ ఎస్.ఇ. చంద్రమౌళిశ్వరావు, ఇ.ఇ.కె.వి.కె. శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ.ఈ.వెంకట్రాం, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం, కల్లూరు అశోక్ చక్రవర్తి, గణేష్, ఎస్.డి.సి రాజేశ్వరి, డి.సి.సి.బి.జి.ఎం.నర్మదా, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, కలెక్టరేట్ సూపరడెంట్స్ మందగోపాల్, రంజిత్ పాల్గొన్నారు.

# పదిహేను రోజుల్లో జీవో 59 ప్రక్రియను పూర్తి చేస్తాం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**




**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 – ప్రభాతవార్త:**
జీవో 59 ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి పంట రుణాలుమాఫీ, నూతన రుణాలు మంజూరు, ఎరువుల సరఫరా, జీవో 58,59, గృహలక్ష్మీ, ఆసరా పింఛన్లు, సోషల్ వెల్ఫేర్, ఇంటి పట్టాలు, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, అటవీ అధికారి కిష్టా గౌడ్, డీఆర్డీవో మదుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ.59 దరఖాస్తుల వసూళ్లుకు చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



**ఖమ్మం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ః**
జి.ఓ.59 క్రింద వచ్చిన దరఖాస్తులకు డిమాండ్ మేరకు అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో వసూళ్ల జరిగేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైద్రాబాదు నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.ఓ.59 క్రింద డిమాండు నోటీసులు, చెల్లింపుల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో జి.ఓ.59 క్రింద రెగ్యులరైజేషన్ ప్రక్రియకు సంబంధించి మొదటి, రెండవ విడత డిమాండ్ నోటీసులు పూర్తిస్థాయిలో జారీచేయడం జరిగిందని, డిమాడు వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్లు పర్యటించి లబ్ధిదారులచే చెల్లింపులు పూర్తి స్థాయిలో జరిగే విధంగా చర్యలు చేపడుతున్న ఆయన అన్నారు. అక్టోబరు నెలాఖరులోగా డిమండ్ పూర్తి మొత్తం వసూలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మదుసూదన్ నాయక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్గోపాల్ పాల్గొన్నారు.



# 1.30కోట్ల రూపాయల సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

**అశ్వాపురం, సెప్టెంబర్20, ప్రభాతవార్త.**
మండలంలోని మల్లెలమడుగు, రామచంద్రాపురం పంచాయతీలలో 1.30కోట్ల రూపాయలతో నిర్మించిన 26సీసీ రోడ్లను బుధవారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రారంభించారు. ఇందులో మల్లెలమడుగు పంచాయతీలో 17సీసీ రోడ్లు, రామాచంద్రాపురం పంచాయతీలో 9సీసీ రోడ్లు వున్నాయి. రెండు గ్రామాల ప్రజలు రేగాకు పూలతో, మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కేవలం కేసీఆర్తోనే సాధ్యమని, పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వుందని, ఆయనపై వున్న నమ్మకంతో ప్రజలు వివిధ పార్టీలనుండి బీఆర్ఎస్లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేగాను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృషవేణి, మల్లెలమడుగు, రామచంద్రాపురం, తుమ్మలచెరువు ఎంపీటీసీలు బేతం రామకృష్ణ, గాదె జయ, తాటి పూజిత స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు ఎమ్మెల్యే పొదెం వీరయ్య మద్దతు

**-వారి సమస్యలపై ముఖ్యమంత్రికి, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రులకు లేఖ**



**భద్రాచలం ప్రభాతవార్త:**
గత పది రోజులుగా భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్ నందు, దుమ్ముగూడెం మండలం, చర్ల మండలం కేంద్రాలలో దీక్షలు చేస్తున్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకి వచ్చి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని, పెరిగిన నిత్యవసరాలు ధరలకు అనుగుణంగా జీతాలకు వెంటనే 26వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, 5లక్షలుగా నిర్ణయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కనీసం మూడు నెలల నుండి అంగన్వాడీలలో కందిపప్పు లేని పరిస్తితి నెలకొన్నప్పుడు పట్టించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలు చేస్తున్న సమయంలో కేంద్రాల తాళాలు పగలగొట్టి కేంద్రాలకు పున: ప్రారంభించాలని వింత ఆలోచనలు చేస్తుందని, వీటిని మానుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, తప్పక వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని, వారికి హామీ ఇవ్వడం జరిగింది. అన్ని రకాల ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శివు సంక్షేమ శాఖ మంత్రిని లిఖితపూర్వకంగా కోరారు.